నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: భైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 20-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:276 పేజీలు:6 వెల: రూ.1/-

రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:సిఎం

హైదరాబాద్ జూలై 19 (ఏక స్ప్రేస్ న్యూస్); : రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.ఆర్ శర్మ ,జనరల్ సెక్రెటరీ ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించారు.ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి అర్చకుల బదిలీలు చేయకూడదని ముఖ్యమంత్రి సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఆదేశాలు ఇచ్చారు. దేవాదాయ శాఖలో 5 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఒకే శాఖ ఒకే వేతన విధానంలో భాగంగా అర్చక ఉద్యోగులకు ఈఏఎఫ్ ద్వారా వేతనాలు అందించడం, అర్చకులకు, సిబ్బందికి పదవీ విరమణ సమయంలో ప్రస్తుతం రూ. 2 లక్షలు మాత్రమే దేవాదాయ శాఖ చెల్లిస్తుంది. కనీస పెన్షన్ అమలు చేయాలని, దేవాదాయ శాఖ సంబంధించిన భూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.దేవాలయ సిబ్బందికి ఈవోల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని కోరారు. అర్చక ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్ కార్డులు అందచేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సందర్భంగా డీవీఆర్ శర్మ, ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డికి దైవ ప్రసాదాన్ని, శేషవస్త్రాలు అందచేసి ఆశీర్వదించి, ధన్యవాదాలు తెలిపారు

ఉప ముఖ్యమంత్రి భట్టితో గ్రూప్ 2, 3 అభ్యర్థుల చర్చలు సఫలం

హైదరాబాద్, జులై 19 :ముందుగా షెడ్యూల్ ప్రకటించిన గ్రూప్ 2, 3 పరీక్షలు వాయిదా పడ్డాయి.. ఈ మేరకు నిరుద్యోగులు ఉప ముఖ్యమంత్రి భట్టితో జరిపిన చర్చలు ఫలించాయి.. పరీక్షలు వాయిదాకు ప్రభుత్వం అంగీకరించింది. కాగా డీఎస్సీ, గ్రూప్ 2 , పరీక్షల మధ్య వారం రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

దీనిపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో నేడు సచివాలయంలో అభ్యర్థులు చర్చించారు. అభ్యర్థులతో చర్చల అనంతరం భట్టి .టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేశారు. డిసెంబరులో గ్రూప్-2 పరీక్షల నిర్వహణ అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దీంతో ఓవర్ ల్యాపింగ్ లేకుండా పరీక్షలు నిర్వహిస్తామని మహేందర్ రెడ్డి చెప్పారు. అలాగే గ్రూప్ 3 పరీక్షలకు కొత్త తేదిన ప్రకటిస్తామని చెప్పారు.

ఇది ఇలా ఉండగా, . రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని మార్చి నెలలో కమిషన్ నిర్ణయించిన విషయం తెలిసిందే. గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షకు వారం రోజులు ముందు డిఎస్సీ పరీక్షలు ఉండటంతో వాయిదాకు అభ్యర్థులు ఉప ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.. ఆయన సానుకూలంగా స్పందించి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు..

నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరో తీపి కబురు చెప్పారు. ప్రభుత్వం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభిస్తామని తెలిపారు. త్వరలోనే ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో అంబేద్కర్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఆన్ లైన్‌లో ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. కోచింగ్ ఇచ్చేందుకు విషయ నిపుణులను తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఆన్ లైన్‌లో పాఠాలు బోధిస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలను ఆయా కేంద్రాల్లోనే డౌట్స్ క్లియర్ చేస్తారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

ఇక అభ్యర్థులతో జరిగిన చర్చలలో ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్ కూడా పాల్గొన్నారు

వాయుగుండంగా మారిన అల్పపీడనం..

-ఐదుజిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్? ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలపై రేవంత్ సమీక్ష

-సరికొత్త విద్యావిధానం
-పిల్లలందరూ స్వంత గ్రామాలలోనే ఇక చదువు
-మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాల పటిష్టతకు చర్యలు
-3వ తరగతి వరకు అంగన్ వాడీల్లోనే ప్లేస్కూల్ తరహా బోధన
-4 నుంచి సెమీ రెసిడెన్షియల్స్.. విద్యార్థులకు రవాణా సదుపాయం
-విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందిచాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి ఆదేశాలు

హైదరాబాద్, జులై 19 :రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను, విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని విద్యా శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం , ఇతర అధికారులకు సీఎం సూచించారు.

ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కు సమాంతరంగా అన్ని చోట్లా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ పై విద్యా శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో సీఎం ఈ మేరకు సూచనలు చేశారు.

అంగన్ వాడీలకు సింగిల్ టీచర్

చిన్న పిల్లలకు సొంత గ్రామాల్లోనే సౌకర్యవంతంగా ఉండేలా ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంగన్ వాడీలలో ఇప్పుడున్న సిబ్బందికి అదనంగా విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు.

రెసిడెన్షియల్స్ కు రవాణా సదుపాయం

3వ తరగతి వరకు అంగన్ వాడీ ప్లే స్కూల్ లో బోధన తర్వాత విద్యార్థులు 4వతరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే ఆయా గ్రామాల నుంచి విద్యార్థులు సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లివచ్చేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలని సీఎం సూచించారు.

విద్యావేత్తలతో చర్చించాక పైలట్ ప్రాజెక్టు

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ప్లే స్కూల్, సెమీ రెసిడెన్షియల్ విధానాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడానికంటే ముందే విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకోవాలని విద్యా శాఖను ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యావేత్తల సూచనలను బట్టి ముందుగా ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రణాళికలు ఉండాలని సీఎం చెప్పారు.

సీఎస్ఆర్ ఫండ్స్ తోనూ..

పాఠశాల్లో వసతులు, సౌకర్యాల పెంపు కోసం ప్రభుత్వ నిధులతోపాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ పైనా దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. వీటితోపాటు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

కెసిఆర్ పదేళ్ల పాలనలో జరిగింది ఆర్థిక విధ్వంసమే - మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-బిఆర్ఎస్ పార్టీగా మార్చి పక్కరాష్ట్రాలతో గొడవలు
-ఒక వైపు ఫోన్ ట్యాపింగ్, మరో వైపు ఇరిగేషన్, విద్యుత్
-రంగాలలో నిరంతర దోపిడి చేసిన ఘనుడు కెసిఆర్
-ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేస్తే?
-ఓర్వలేకే కాంగ్రెస్ పై బిఆర్ఎస్ నిందలు

కరీంనగర్, జులై 19 : కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ధ్వజమెత్తారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి .. టీఆర్ఎస్ ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్ గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు

. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లా మంత్రిగా జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి నేడు కరీంనగర్ కు వచ్చిన ఆయన ముందుగా మీడియాతో మాట్లాడుతూ, ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు.

ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు.

రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు సీఎస్ సమీక్ష

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);:: రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్ట్‌కి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ కార్యకలాపాలు ద్విగుణికృతము

-క్రీడారంగంలో సమూల మార్పుకు సమిష్టి కృషి
-ఎల్బీ స్టేడియంలో సమీక్ష నిర్వహించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ రాష్ట్రంలో క్రీడా అభివృద్ధి క్రీడాకారుల సంక్షేమం కొరకు క్రీడారంగంలో మౌలిక మార్పుల కొరకు సమిష్టిగా కృషి చేద్దామని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే.శివసేనారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్పోర్ట్స్ అథారిటీ ప్రధాన కార్యదర్శి ఎల్బీ స్టేడియంలో ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మరియు ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు గత పది ఏళ్ల నుండి కుంటుపడిన అన్ని రంగాల మాదిరిగానే క్రీడారంగంలో కూడా సమూలమార్పు రావాలని, తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి,క్రీడాకారుల సంక్షేమానికి మంచి జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కార్యకలపాలు ద్విగుణికృతము కావాల్సిన అవసరం ఉందని ఇందుకు స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది,కోచులతోపాటు క్రీడా సంఘాలు, యావత్ తెలంగాణ క్రీడా సమాజం లోని ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎల్బీ స్టేడియంలో కోచింగ్ ఇస్తున్న వివిధ క్రీడాంశాల గురించి ఆయన తిరిగి వివరాలు తెలుసుకున్నారు. మరింత మెరుగైన శిక్షణ ఇచ్చి భావి క్రీడాకారులను చాంపియన్లుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు, ఎల్బీ స్టేడియంలో ప్రస్తుతం ఉన్న స్కేటింగ్ రింక్ ను మార్చి బాస్కెట్ బాల్ స్టేడియం నిర్మించాలన్న ప్రతిపాదనపై ఆయన సమీక్షిస్తూ, స్కేటింగ్ రింక్ ను అక్కడ్నుంచి మార్చకుండా, బాస్కెట్ బాల్ స్టేడియానికి అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసారు.ఆ స్థలంలో నిర్మించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు . ఇందుకోసం అవసరమైన పనులు చేపట్టడానికి దాదాపు ఒక కోటి 20 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్ రింక్ ను తీర్చిదిద్దాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయన వెంట వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి తోపాటు డిప్యూటీ డైరెక్టర్లు అనురాధ,రవీందర్ శ్రీలత, చంద్రారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు

ఆధునిక డ్రైనేజీ నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టాలి : ఎమ్మెల్యే మర్రి

హైదరాబాద్, జులై 19 :: ఆధునిక డ్రైనేజీ నిర్మాణాలుప్రభుత్వం చేపట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం ఖైరతాబాద్‌లో గ్రేటర్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండీ ఆశోక్ రెడ్డిని కలసి నియోజక వర్గంలో ఆధునిక డ్రైనేజీ, మంచి నీటి పైపులైన్‌లు, రిజర్వాయర్ ఏర్పాటుకు ప్రతిపాదనలను ఎమ్మెల్యే అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డ్రైనేజీ కాలువలు శిథిలావస్థకు చేరడంతో పాటు మురుగు నీటి పారుదలకు సరిపడా సామర్థ్యం లేదని అన్నారు. జనసాంద్రత పెరగడంతో కొత్తగా కాలనీలు వెలుస్తున్నాయని, వారికి డ్రైనేజీతో పాటు నీటి కోసం కొత్తగా పైపులైన్‌లు వేయాలని అన్నారు.

కొత్తగా కడుతున్న భవనాలకు మురుగు నీరు పారుదలకు సౌకర్యం లేకున్నా భవనాలకు అనుమతులు ఇవ్వడంతో మురుగు నీరు రోడ్లపైన పారుతుందని అన్నారు.

ఎట్టకేలకు గ్రూప్-2 ఎగ్జామ్‌ను వాయిదా

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : నిరుద్యోగుల ఉద్యమానికి రేవంత్ సర్కార్ తలవంచింది. ఎట్టకేలకు గ్రూప్-2 ఎగ్జామ్‌ను వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 7, 8 తేదీల్లో నిర్వహించాల్సిన గ్రూప్-2 రాతపరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. డిసెంబర్‌లో నిర్వహించనున్న గ్రూప్-2 రాతపరీక్షల తేదీలను త్వరలోనే వెల్లడించనున్నారు.గ్రూప్-2 వాయిదాతో పాటు పోస్టుల సంఖ్య పెంచాలని గత నెల రోజులుగా నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

కొద్ది రోజుల క్రితం టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో పాటు ఉస్మానియా యూనివర్సిటీ, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలు, ఆందోళనల్లో పాల్గొన్న నిరుద్యోగులపై పోలీసులు ఉక్కుపాదం మోపి లాఠీలు ఝుళిపించారు.

ఇటీవలే అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి వేళ భారీ నిరసన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. తెలంగాణ సచివాలయం ముట్టడికి కూడా నిరుద్యోగులు పిలుపునివ్వడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. మొత్తానికి నిరుద్యోగుల ఉద్యమం ఫలించింది.

పోస్టోపోన్ వరకేనా..? పోస్టులు పెంచుతారా..?

మొత్తం 783 పోస్టుల భర్తీకి గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడింది. ఈ పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వాయిదాతో పాటు పోస్టులు కూడా పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 2 వేల పోస్టులు అదనంగా పెంచాలని నిరుద్యోగుల డిమాండ్. మరి పోస్టులు పెంచుతారా..? లేదా అనే దానిపై అనుమానం ఉందని నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

'హైడ్రా' విధి విధానాలు విడుదల

హైదరాబాద్, జులై 19 :తెలంగాణ ప్రభుత్వం "హైడ్రా" విధివిధానాలు విడుదల చేసింది. హైడ్రా చైర్మన్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. సభ్యులుగా మున్సిపల్ శాఖ మంత్రి, రెవెన్యూ మంత్రి ఉండనున్నారు. అంతేకాకుండా.. హైదరాబాద్, రంగారెడ్డి ఇంఛార్జ్ మంత్రులు, జీహెచ్ఎంసి మేయర్, సీఎస్, డీజీపీ, ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీలు హైడ్రాలో సభ్యులుగా ఉంటారు.

ఆర్గనైజేషన్ ఆఫ్ ఫీల్డ్ టీమ్‌లు:

హైడ్రా అవసరమైన నబ్ డివిజన్‌లు, అవసరమైన మెటీరియల్, పరికరాలు, వాహనాలతో కూడిన ఫీల్డ్ టీమ్‌లతో తగిన సంస్థ నిర్మాణాన్ని కలిగి ఉండాలి.

ట్రాఫిక్ సమన్వయం, నిర్వహణ:

ట్రాఫిక్ నిర్వహణ కోసం హైడ్రా, దాని అధికారులు రెగ్యులర్ ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుంటారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో ట్రాఫిక్‌ను నిర్వహించడానికి ప్రత్యేకంగా నీరు నిలిచిన ప్రాంతాలు, రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాలు, విపత్తు పీడిత ప్రాంతాలు, తుఫానుపై ట్రాఫిక్ జామ్‌లకు ప్రాధాన్యత ఇస్తారు. భారీ వర్షాల సమయంలో నీరు మొదలైనవి క్లియర్ చేయాలి.

హైడ్రాకు బడ్జెట్ ప్రభుత్వం నుండి కేటాయింపు చేస్తుంది. GHMC, HMDA, TGIIC, TGSPDCL, HMWSSB, MRDCL, HGCL, ఇతర యుటిలిటీల వంటి సంస్థలు, స్థానిక అధికారుల నుండి చందాలు, రుసుముల ద్వారా నిధులు వినియోగిస్తారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ సబ్ కమిటీ చైర్మన్ గా ఎండి , యుడి ప్రిన్సిపల్ సెక్రటరీ, మెంబర్ కన్వీనర్ గా హైడ్రా కమిషనర్, సభ్యులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూ శాఖ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, డిజి టిజి డిజాస్టర్ రెస్పాన్స్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్, వాటర్ సూయిజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ డెవలప్మెంట్ మెట్రోపాలిటన్ కమిషనర్, గ్రేటర్ మనిసిపల్ కార్పొరేషన్ కమిషనర్, హెచ్ ఎం ఆర్ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్, టిజి ఎస్పీ డిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్-ఇన్-చీఫ్, టిసియుఆర్ ప్రాంతంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, యుఎల్బీ ల మున్సిపల్ కమిషనర్లు, చైర్మన్, సబ్ కమిటీ నామినేట్ చేసిన ఇతర సభ్యులు ఉంటారు.

చారాణ కోడికి.. బారాణ మసాలా..!

- కాంగ్రెస్ రుణమాఫీపై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న లక్ష రూపాయాల వరకు రుణమాఫీ చేసినట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లక్ష రూపాయాల వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ.. ఆ లోపు రుణాలు ఉన్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్ పంటల రుణమాఫీ చూస్తుంటే చారాణ కోడికి.. బారాణ మసాలా.. అనే సామెత గుర్తుకు వస్తుందని కేటీఆర్ విమర్శించారు.రుణమాఫీ అయిన రైతుల కన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల

స్లో పాయిజన్‌గా మారుతున్న జంక్ ఫుడ్స్ !

(21 జూలై "జాతీయ జంక్ ఫుడ్స్ దినం" సందర్భంగా)

పాశ్చాత్య దేశాల వంట గదుల్ని జంక్ ఫుడ్స్ ఎప్పుడో దండయాత్ర చేసాయి. యూఎస్ లాంటి పశ్చిమ దేశాల్లో జంక్ ఫుడ్ లేకుండా ఒక్క పూటైనా గడవడం లేదు. 1950ల్లో మైక్రోబయాలజిస్ట్ మైఖేల్ జాకబ్సన్ రూపొందించిన జంక్ ఫుడ్ అనే పదం నేడు విశ్వ మానవాళి ఆరోగ్యాన్ని కబళించే స్థాయికి ఎదిగింది. 'జంక్' అనగా 'చెత్త' అని 'జంక్ ఫుడ్' అనగా 'చెత్త లాంటి ఆహారమని' అర్థం చేసుకోవాలి. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, ప్రాకెట్/ప్రాసెస్డ్ ఫుడ్ అనేది భారత దేశమంతటా శర వేగంగా తిష్ట వేస్తున్నది. జంక్, ఫాస్ట్ ఫుడ్ కర్చర్ నేటి డిజిటల్ యుగ భారత యువతకు కూడా దురలవాటుగా మారుతున్నది. నాలుక రుచికి లొంగి జంక్ ఫుడ్‌ను లెట్టలేసుకుంటూ తింటున్న నవ యువత తమ ఆరోగ్యాలను తామే బలి తీసుకుంటున్నారు. వేగవంతమైన నేటి జీవనశైలిలో ఫాషన్ల పేరుతో మన యువత పాడు అలవాట్లకు లొంగి పోతున్నారు. జంక్ ఫుడ్స్ దురలవాటు వలలో చిక్కిన యువత తమ ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారు.

జంక్ ఫుడ్స్‌తో మిలియన్ల మరణాలు:

ప్రపంచవ్యాప్తంగా జంక్ ఫుడ్ వినియోగాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లో, ముఖ్యంగా యువతలో జంక్ ఫుడ్ ప్రతికూల ప్రభావాలను అవగాహన పరచడానికి ప్రతి ఏట 21 జూలై రోజున విశ్వ మానవాళి "జాతీయ జంక్ ఫుడ్ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రతి ఏట పొగాకు దురలవాటుతో 8 మిలియన్ల మరణాలు సంభవిస్తే, జంక్ ఫుడ్ విష వలలో చిక్కడం వల్ల 11 మిలియన్ల మరణాలు నమోదు అవుతున్నాయనే ప్రమాదకర వార్త మనల్ని కలవరపరుస్తున్నది. 70 ఏళ్లు దాటిన వృద్ధుల్లో సహితం జంక్ ఫుడ్ ఆధార అనారోగ్యాలతో 22 శాతం మంది మరణిస్తున్నారని తెలుస్తున్నది.

జంక్ ఫుడ్ అనగా..!

అధిక చెక్కరలు, కొవ్వులు, ఉప్పు, ఎక్కువ కాలరీలు కలిగి పోషక విలువలు (మాంసకృత్తులు, మినరల్స్, విటమిన్స్ సాంటివి) లేని ఆహార పదార్థాలను జంక్ ఫుడ్స్‌గా నిర్వచిస్తున్నాం. యూఎస్ లాంటి పశ్చిమ దేశాల్లో కాలుమోపి అక్కడి ప్రజలను వశపరుచుకున్న జంక్ ఫుడ్ కల్చర్ నేడు అన్ని దేశాల్లో నలుమూలల విస్తరించడం విచారకరం. సూపర్ మార్కెట్లు, మాల్స్ విస్తరించిన నేటి సమాజంలో జంక్, ప్రాసెస్డ్, ప్యాకెట్, ఫాస్ట్ ఫుడ్స్ విప్లవం వరదలా ఎగిసి పడడంతో ప్రజారోగ్యం కొట్టుకుపోతున్నది. రుచులు, రంగులు, అతి వేపుడు (డీప్ ఫ్రై) ఫుడ్స్ వినియోగదారుల నోట్లో నీళ్లు ఊరే విధంగా అయస్కాంతం వలె ఆకర్షిస్తున్నాయి. వీధుల్లో అమ్ముతున్న భారతీయ ఆహార పదార్థాలైన పూరీలు, పరాటా, కుల్చా, కచోరీ, టిక్కా, బుజియా, నమ్కీన్, పొటాటో చిప్స్, పానీ పూరీ, ఆలు బజ్జీ, ఆలు సమోసా, ఆలు బోండా, బిర్యానీ, పకోడీ లాంటివి కూడా జంక్ ఫుడ్స్ వర్గానికే వస్తాయని తెలుపుతున్నారు.

జంక్ ఫుడ్స్‌తో పెరుగుతున్న రోగాలు:

బర్గర్లు, పిజ్జాలు, వైట్ బ్రెడ్, బేకరీ ఐటెమ్స్, వేపుళ్లు, కేకులు, పేస్ట్రీలు, ఫ్రెంచ్ ఫ్రైయ్స్, ఐస్‌క్రీమ్‌లు, శీతల పానీయాలు, చాకొలెట్స్, చిప్స్, ప్రాసెస్డ్ మాంసం, ఛీజ్, స్ట్రీట్ ఫుడ్స్ లాంటి అనేక రుచికరమైన చెత్త చెదార ఆహార పదార్థాలు మనల్ని వశపరుచుకొని, మన ఆరోగ్యాలను హరిసేతున్నాయన్ తెలుసుకోవాలి. జంక్ ఫుడ్స్ నిత్యం తీసుకునే దురలవాటు కలిగిన పౌరుల్లో స్థూలకాయం, కొలెస్టరాల్ పెరగడం, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు లాంటి జీవనశైలి రుగ్మతలు కలుగుతున్నాయి. 93 శాతం మంది పిల్లలు వారానికి కనీసం రెండు సార్లు జంక్/ప్యాకెట్ ఫుడ్స్, 56 శాతం ఐస్‌క్రీమ్‌లు/చాకొలెట్స్, 40 శాతం పిల్లల లంచ్ బాక్సుల్లో జంక్ ఫుడ్స్ తీసుకుంటున్నారు. జంక్ ఫుడ్స్ వినియోగం పిల్లల్లో పెరగడంతో 10 శాతం మంది స్థూలకాయులుగా మారుతున్నారు. నేటి యువత ప్రతి రోజు బేకరీ ఐటెమ్స్ వైపు చూడడం సాధారణం అవుతున్నది. పాఠశాల పిల్లల్లో 44 శాతం బాలురు, 56 శాతం బాలికలు జంక్/ప్యాసెస్డ్ ఫుడ్స్ వాడుతున్నారు. ముఖ్యంగా కనీసం 14 శాతం మంది చాకొలెట్స్, 13 శాతం బేకరీ ఫుడ్స్, 7 శాతం శీతలపానీయాలు, 5 శాతం షుగర్ డ్రింక్స్ వాడుతున్నారని అంచనా వేస్తున్నారు.

భారత్‌లో వేగంగా వ్యాపిస్తున్న జంక్ ఫుడ్ కల్చర్:

భారతంలో జంక్, ఫాస్ట్ ఫుడ్ సంస్కృతి దినదినం వేగంగా విస్తరిస్తున్నది. నిన్న మహానగరాలకే పరిమితమైన జంక్ ఫుడ్స్ నేడు పల్లె పల్లెన వీధుల్లో తిష్ట వేసి ప్రజలను ఆకర్షిస్తున్నాయి, తమ విష వలలో పడేసుకుంటున్నాయి. 1996లో తొలిసారి మెక్‌డొనాల్డ్ జంక్ ఫుడ్ కేంద్రం భారత్‌లో నెలకొల్పబడి నేడు జంక్ ఫుడ్ తయారీదారులు పుట్టగొడుగుల్లా వీధి వీధిన వెలుస్తున్నాయి. ప్రతి ఏట 10 శాతం జంక్ ఫుడ్ వినియోగదారులు పెరగడంతో భారతదేశవ్యాప్తంగా నేడు 400లకు పైగా మెక్‌డొనాల్డ్ కేంద్రాలు, 380కి పైగా కెఎఫ్‌సి కేంద్రాలు ఆకర్షణీయ ప్రాంగణాలుగా వెలసి వినియోగదారులను తమ బుట్టలో వేసుకొంటున్నాయి. చిన్న కుటుంబాలు పెరగడం, తల్లితండ్రులు ఉద్యోగాలు చేయడం, పిల్లల ప్యాకెట్ మనీ వెసులుబాటు పెరగడం, ఆదాయాలు పెరగడం, ఇంటి వంటలకు చరమగీతం పాడడం, పిల్లలు రుచులకు బానిసలు కావడం లాంటి కారణాలతో జంక్ ఫుడ్స్ కల్చర్ వాయువేగంగా విస్తరిస్తున్నది.

ఏం తినాలి, ఏం తినకూడదు !

వ్యాధివ్యనిరోధకశక్తి పెంచడానికి ఉపకరించే వంటింటి అమ్మ చేతి వంటలను తీసుకోవడం ఉత్తమ మార్గం. మాంసాహారం, గుడ్లు, పాలు/పెరుగు, డ్రై ఫ్రూట్స్, పులుపు పదార్థాలు, విటమిన్ రిచ్ ఆహారం, ఖనిజ లవణాలు కలిగిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పోషకాహార పదార్థాలను తీసుకోవడం ఆరోగ్యకరం. వీటికి తోడుగా అల్లం, వెల్లుల్లి, మిరియాలు, సొంటి, మసాలా దినుసులు, పసుపు, ఉల్లుగడ్డలు లాంటి పదార్థాలున్న ఆహారం లాభదాయకం, ఆరోగ్య ప్రదాయకం. చక్కెరలు, ఉప్పు, కొవ్వులు అధికంగా ఉన్న ప్రమాదకర రుగ్మతలకు కారణమైన ఆహార పదార్థాలను పూర్తిగా తగ్గించాలి.

ఉత్తమ ఆహారమై ఆరోగ్య ప్రదాయకం. సంపూర్ణ ఆరోగ్యమే మహా భాగ్యం. రుచులకు లొంగి జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్, ప్యాకెట్, డీప్ ఫ్రై ఫుడ్స్‌ను "స్లో పాయిజన్"గా భావించి దూరం చేసుకోవాలి. మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహార పదార్థాల మీద ఆధారపడతాయని తెలుసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే ఫుడ్స్‌ను తీసుకుందాం, మన ఆరేగ్యాన్ని మనమే కాపాడుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

విద్యకు నైపుణ్యాలు తోడైతే అద్భుత భవిత - కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి

హైదరాబాద్, జులై 19 :నేటి యువతలో సరైన విద్యకు నైపుణ్యాలు తోడైతే అద్భుత భవిష్యత్తు ఆహ్వానిస్తుందని ప్రముఖ విద్యా వేత్త, కాలమిస్ట్, విశ్రాంత ప్రిన్సిపల్ యువతకు పిలుపునిచ్చారు. ఈ రోజు కరీంనగరంలో నిర్వహించిన ఒక్క రోజు "ఎలక్ట్రీషియన్లకు ఆధునిక నైపుణ్య మెలకువలు" అనే శిక్షణ శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు సమాజంలో మంచి నైపుణ్యం ఉన్న ఎలక్ట్రీషియన్లు, మెకానిక్‌లకు అపార ఆదరణ ఉందని తెలిపారు. ఉన్నత విద్య లేనప్పటికీ ఎలక్ట్రీషియన్లకు చక్కటి మెలకువతో కూడిన న వైరింగ్ నైపుణ్యాలతో తమ తమ వృత్తుల్లో రాణిస్తూ, చక్కటి జీవనోపాధిని కూడా పొందడం చూస్తున్నామని తెలిపారు. ఉన్నత విద్య ఉండి నైపుణ్యాలు లేని వారి కన్న విద్య లేనప్పటికీ నైపుణ్యాలు మెండుగా ఉన్న ఎలక్ట్రీషియన్లకు సమాజంలో గౌరవం, ఆకర్షణీయ జీవన భృతి లభించడం చూస్తున్నామని తెలిపారు. కీ కంపెనీ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ శిక్షకులు ఇంజనీర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వృత్తిని ఎంచుకొని సేవలు అందిస్తున్న ఎలక్ట్రీషియన్లకు కనీస సంబంధిత ఆధునిక పరిజ్ఞానం అవసరమని గుర్తించి ఇలాంటి నైపుణ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిక చేసిన ఎలక్ట్రీషియన్లకు కావలసిన సాంకేతిక నైపుణ్యాలను ప్రయోగాత్మక వివరణలతో శిక్షణకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీ కెంపెనీ రాష్ట్ర భాధ్యులు వాసుదేవ రావు, కీ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శివ కుమార్, 60 మణది ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు.

ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడండి- వరదలపై చంద్రబాబు సమీక్ష

అమరావతి, జులై 19 : భారీ వర్షాలు, వరదలపై ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు నేడు సమీక్ష సమావేశం నిర్వమించారు.. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపిన ఆయన.. ఆయా జిల్లాలలో తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.. ప్రజలను అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.. 185 ఎంఎంకు గాను 244 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది.. రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదు అయ్యిందని ఈ సందర్భంగా వెల్లడించారు.. చెరువులు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు..

అయితే, రాష్ట్రంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు అధికారులు. ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడి ఉంటాయని.. వీటిపై దృష్టిపెట్టాలని సూచించారు సీఎం చంద్రబాబు.. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేసిన ఇయన.. ఫ్లడ్ మాన్యువల్ ను అధికారులు పాటించాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయట పడుతుంది. అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్ గా పని చేయాలని ఆదేశించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి

-పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో పహనీలపై రుణాలు తీసుకుని రైతులకు వర్తింపజేయాలి,

-2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి

- మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేసారు. గురువారం మీడియా సమావేశం లో మాట్లాడుతూ అని గత 10 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపుకి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని, పట్టాదార్

పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహణీసకల, మీ పహణి ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని,మరి కొంతమంది రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలని కోరారు. అని ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

హెరిటేజ్ మిట్స్ ది ప్రజెంట్ పుస్తకాల తొలి ప్రతులను అందుకున్న భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జులై 19 :'వింగ్స్ టు అవర్ హోప్స్'; 'ఆశావోన్ కి ఉడాన్'; 'కహానీ రాష్ట్రపతి భవన్ కి'; 'రాష్ట్రపతి భవన్: హెరిటేజ్ మిట్స్ ది ప్రజెంట్' పుస్తకాల తొలి ప్రతులను రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అందుకున్నారు. గురువారం(జూలై 18, 2024) రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమెకు ఈ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, ప్రచురణల విభాగం డైరెక్టరేట్ అధికారులతో పాటు సమాచార, ప్రసార శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రచురణల విభాగం డైరెక్టరేట్ ప్రచురించిన ఈ పుస్తకాలను గురువారం రాష్ట్రపతి భవన్‌లోని సాంస్కృతిక కేంద్రంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్, సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖల సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్, సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాహు లాంఛనంగా ఆవిష్కరించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము తన పదవీకాలం తొలి ఏడాదిలో చేసిన ప్రసంగాల్లో కొన్ని ఎంపిక చేసిన వాటి సేకరణనే 'వింగ్స్ టు అవర్ హోప్స్'; 'ఆశావోన్ కి ఉడాన్' పుస్తకాలు. 'కహానీ రాష్ట్రపతి భవన్ కి' అనేది రాష్ట్రపతి భవన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంబంధించిన సమాచారంతో పిల్లల కోసం ఆసక్తి కలిగించే రీతిలో, సులువైన భాషలో రాసిన పుస్తకం. 'రాష్ట్రపతి భవన్: హెరిటేజ్ మిట్స్ ది ప్రజెంట్' రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణశైలిని చూపే చిత్రాలతో కూడిన పుస్తకం. ఇందులో అందరు మాజీ రాష్ట్రపతులకు సంబంధించిన సమాచారం కూడా ఉంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సంబంధించిన సమాచారం, ఆమె పదవీకాలం జరిగిన ప్రధాన కార్యక్రమాలకు సంబంధించిన చిత్రాలు కూడా ఈ పుస్తకంలో పొందుపరిచారు.

ప్రత్యర్థులపై పట్టు సాధించేందుకు భారత సాయుధ దళాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి: సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ, జులై 19 :ప్రత్యర్థులపై పట్టు సాధించేందుకు భారత సాయుధ దళాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. గ్రహించిన ముప్పును దృష్టిలో ఉంచుకుని మన యుద్ధ సన్నాహాలు, వ్యూహాలు, భావనలను మెరుగుపరుస్తున్నారు. కార్గిల్ విజయ్ దివస్‌కు 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా 2024 జూలై 18న న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో త్రివిధ దళాధిపతి (సీడీఎన్) అనిల్ చౌహాన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

కార్గిల్ వీరులకు అవార్డులు సీడీఎస్.. యుద్ధంలో సైనికులు, వీరనారీలు చేసిన అపారమైన సహకారం, త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ ప్రయోజనానికి మద్దతు ఇచ్చినందుకు భారత రక్షణ పరిశ్రమను ఆయన ప్రశంసించారు.

భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న సాయుధ దళాలను తయారు చేసేందుకు దేశీయ మార్గాల ద్వారా మౌలిక సదుపాయాలు, బలమైన నిర్వహణ సౌకర్యాలు కల్పించేందుకు సామర్థ్య అభివృద్ధి కోసం ప్రగతిశీల పద్ధతిలో ప్రయత్నిస్తున్నట్లు జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. యుద్ధ సామర్థ్యాన్ని, సమర్థతను పెంపొందించడానికి బహుళ పునర్వ్యవస్థీకరణ, పునర్నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

బహుళ-డొమైన్, బహుళ-స్పెక్ట్రమ్ సవాళ్లకు సాయుధ దళాలు సిద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకతను భవిష్యత్తులో రానున్న సైనిక, సైనికేతర భద్రతా సవాళ్లు తెలుపుతున్నాయని నొక్కి చెప్పారు. భూమి, సముద్రం, గగనతలం, అంతరిక్షం, సమాచారం, సైబర్ స్పేస్ ఇలా అన్ని రంగాలు నిరంతరాయంగా ఏకీకృతం కావటం, నిర్వహణ విషయంలో సాయుధ దళాలకు చెందిన వివిధ శాఖల మధ్య సమన్వయ వ్యవస్థలను ప్రవేశపెట్టడం అనివార్యమని అన్నారు.

బలమైన, ప్రతిస్పందించే రక్షణ వ్యూహ అవసరాన్ని కార్గిల్ యుద్ధం నొక్కిచెప్పిందని అన్నారు. 'మన నరిహద్దులను రక్షించడానికి అప్రమత్తత, సంసిద్ధతను కొనసాగించే ప్రాముఖ్యతను కార్గిల్ యుద్ధం తెలిపింది. శత్రు దేశాల తటస్థతను కాపాడటానికి , ప్రపంచ దేశాల మద్దతును పొందడానికి సమర్థవంతంగా ఉపయోగపడే ప్రజా, అంతర్జాతీయ దౌత్య ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది." అని సీడీఎస్ తెలిపారు.

సాయుధ దళాల ఏకీకరణ దిశగా తీసుకున్న చర్యల గురించి ప్రధానంగా ప్రస్తావిస్తూ.. త్రివిధ దళాలు ఇప్పుడు ఉమ్మడి సంస్కృతిని పెంపొందించడానికి, అనేక రంగాలలో తమను తాము ఏకీకృతం చేసుకోవడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

భారతదేశంలో స్వేచ్ఛాయుత, బహిరంగ మీడియా ఉన్న మొదటి టెలివిజన్ యుద్ధంగా కార్గిల్‌ను వర్ణించిన ఆయన.. వివిధ దృక్పథాల మధ్య సంఘర్షణ ప్రపంచ వ్యాప్తంగా చూసే కోణాన్ని రూపొందిస్తున్నాయని, దీనితో 'ఇన్ఫర్మేషన్ డొమైన్' మరొక కీలక యుద్ధ వేదికగా ఆవిర్భవించిందని నొక్కి చెప్పారు.

సాయుధ దళాల దృఢసంకల్పం, నిస్వార్థం, భీకర ధైర్యసాహసాలకు కార్గిల్ యుద్ధం పర్యాయపదంగా మారిందని, భవిష్యత్తులో ఎదురయ్యే ముప్పులు, సవాళ్లపై దృష్టి సారించాలని దేశాన్ని సమిష్టిగా ప్రోత్సహిస్తుందని అన్నారు.

భారత్‌లో వాయిస్-ఓవర్ కళాకారుల నైపుణ్యాభివృద్ధి కోసం "ది వాయిస్ బాక్స్" కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ఎన్ఎఫ్‌డీసీ- నెట్‌ఫ్లిక్స్

న్యూఢిల్లీ, జులై 19 :కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డీసీ)- నెట్‌ఫ్లిక్స్ ఇండియా సంయుక్తంగా దేశంలోని వాయిస్-ఓవర్ కళాకారుల కోసం "ది వాయిస్ బాక్స్" అనే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించింది.

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు, సంయుక్త కార్యదర్శి (చిత్రాలు) శ్రీమతి బృందా దేశాయ్, నెట్‌ఫ్లిక్స్ లీగల్ డైరెక్టర్ శ్రీ ఆదిత్య కుట్టి, నెట్‌ఫ్లిక్స్ కాంపిటీషన్ పాలసీ అధికారి ఫ్రెడ్రీ సోమ్స్, పెరల్ అకాడమీ చైర్మన్ శరద్ మెహ్రో తదితరులు పాల్గొన్నారు.

నేడు దిల్లీలోని శాస్త్రి భవన్ వేదికగా జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎఫ్‌డీసీ) ఎండీ, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (బ్రాడ్‌కాస్టింగ్ 2) ప్రీతుల్ కుమార్, నెట్‌ఫ్లిక్స్ ఇండియాకు చెందిన జనరల్ కౌన్సిల్, బిజినెస్, లీగల్ అఫైర్స్ సీనియర్ డైరెక్టర్ శ్రీ కిరణ్ దేశాయ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఇది భారతీయ సినిమాను ప్రోత్సహించడానికి అదేవిధంగా మీడియా, వినోద పరిశ్రమలో ప్రతిభను పెంపొందించడానికి ఎన్ఎఫ్‌డీసీ- నెట్‌ఫ్లిక్స్ సంయుక్తంగా కలిసి పనిచేయనున్నాయి.

ఈ వాయిస్ బాక్స్ కార్యక్రమం వాయిస్ ఓవర్ కళాకారులకు ఆర్‌పీఎల్ (రికగ్నిషన్ ఆఫ్ ప్రయర్ లెర్నింగ్) శిక్షణను అందించనున్నారు. ఇంగ్లిష్, హిందీ, మరాఠీ, బెంగాలీ, మలయాళం, తమిళం, తెలుగు, గుజరాతీ భాషలలో శిక్షణ ఉంటుంది. ఈ వర్క్‌షాప్‌లో శిక్షణ (అతిథి ఉపన్యాసాలు, మార్గదర్శక సెషన్లు), మూల్యాంకనం ఉండనున్నాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాలు- న్యూఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, అహ్మదాబాద్, హైదరాబాద్, చెన్నై, కొచ్చిలలో శిక్షణ ఉంటుంది. ప్రాథమిక స్క్రీనింగ్‌లో 210 మందిని ఎంపిక చేసి, ఒక్కో బ్యాచ్‌లో 30 మందికి శిక్షణ ఇస్తారు. ఇందులో పాల్గొనే వారిలో కనీసం 50 శాతం మంది మహిళలను ఎంపిక చేయనున్నారు.

భారతదేశంలోని ప్రముఖ డిజైన్ సంస్థ పర్ల్ అకాడమీ ఈ కార్యక్రమానికి శిక్షణ భాగస్వామిగా ఉంటుంది. ప్రతి బ్యాచ్ నుండి ఏడుగురు అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన వారిని ఎంపిక చేసి నెట్‌ఫ్లిక్స్ ప్రత్యేక ప్రాజెక్ట్ అయిన "ఆజాదీ కి అమృత్ కహానియా" లో పాలుపంచుకునేందుకు ఎంపిక చేస్తారు. వారు భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రతిబింబించే కథలను వివరించడానికి తమ స్వరాలను అందిస్తారు.

మీడియా, వినోద రంగాల్లో రెండేళ్లకు పైగా అనుభవం ఉన్న వృత్తినిపుణులను, ముఖ్యంగా మహిళలు వాయిస్ ఓవర్ లో తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఆసక్తి కనబరిచేవారికి ఈ కార్యక్రమం ఉపయుక్తంగా ఉంటుంది.

ఈ 'వాయిస్ బాక్స్' నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ ప్రాయోజిత కార్యక్రమం. ఇది ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా తక్కువ ప్రాతినిధ్యం కలిగిన వారిని టీవీ, చలనచిత్ర రంగాల్లో విజయం సాధించేందుకు ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేశారు. దీనికోసం ఐదేళ్లలో ప్రతి ఏడాది పంద మిలియన్ డాలర్లను కేటాయించింది.

దరఖాస్తు చేసేందుకు, మరింత సమాచారం కోసం ఎన్ఎఫ్‌డీసీ వెబ్‌సైట్ సందర్శించండి. ఎన్ఎఫ్‌డీసీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌ని సందర్శించండి.

ఇచ్ఛాపురంలో కేంద్రమంత్రి రామ్మోహన్..

అమరావతి, జులై 19 : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్ఛాపురం చేరుకున్నారు. ఎమ్మెల్యే అశోక్ తో కలసి గ్రామదేవత ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తాగునీరు, సాగునీరు అందించేందుకు జిల్లా స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షిస్తున్నారు. మున్సిపల్ వైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఆర్డీవో భరత్ నాయక్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, లారీ ఢీ- పలువురు ప్రయాణికులకు గాయాలు

అమరావతి, జులై 19 :జిల్లాలోని లావేరు మండలం అదపాక వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురు గాయపడ్డారు. విశాఖపట్నం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న లారీ ఒకదానితో ఒకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను శ్రీకాకుళం రిమ్స్‌కు చికిత్స కోసం తరలించారు. లావేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రులు..

కర్నూలు, జులై 19 :జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా-పారిశుద్ధ్యం, నీటి పారుదల శాఖ, విద్యుత్తు శాఖ తదితర అంశాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి, బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి. భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ మధుసూదన్, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యామ్ బాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి, నంద్యాల జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా రైజింగ్ టేలెంట్ ఐడెంటిఫికేషన్ (కెఐఆర్ టిఐ) కార్యక్రమానికి కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ వద్ద నుంచి సరికొత్త ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జులై 19 :పారిస్ ఒలింపిక్స్ సమీపిస్తున్న వేళ, 'ఖేలో ఇండియా రైజింగ్ టేలెంట్ ఐడెంటిఫికేషన్ (కెఐఆర్ టిఐ.. 'కీర్తి') పేరుతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు మరియు కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ నుంచి సరికొత్త ప్రోత్సాహం లభించనుంది. ఈ కార్యక్రమంలో రెండో దశను మంత్రి రేపు న్యూ ఢిల్లీలో ప్రారంభించనున్నారు. ఇంతకుముందు, కెఐఆర్ టిఐ ఒకటో దశ గత మార్చి 12న చండీగఢ్ లో ప్రారంభమైంది.

అన్ని రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకొంటూ మదింపు కోసం జిల్లాను ఒక యూనిట్ గా తీసుకొని ఆర్థిక సంవత్సరం 2024-25 లో 20 లక్షల మదింపుల లక్ష్యాన్ని సాధించాలనే ఉద్దేశంతో డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యాన్ని ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో ప్రతి ఒక్క చిన్నారి చెంతకు క్రీడలను తీసుకుపోవడం, అంతిమంగా ఖేలో ఇండియా ఆవిష్కరించే పిరమిడ్ కోవకు చెందిన కార్యక్రమాల ద్వారా శ్రేష్ఠత్వాన్ని సాధించాలన్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృష్టి కోణానికి అనుగుణంగా ఉంది.

కెఐఆర్ టిఐ మొదటి దశలో 28 రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు పరిధిలోని డెబ్బయ్ కేంద్రాలలో 3,62,683 రిజిస్ట్రేషన్ ల నుంచి సుమారు 51,000 మదింపులు జరిగాయి. ఖేలో ఇండియా కార్యక్రమాలలో ప్రతిసారి రాణించిన మహారాష్ట్ర లో 9,168 మదింపులు, హరియాణా లో 4820 మదింపులు జరిగాయి; ఈ రెండు రాష్ట్రాలలో మదింపులు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. 4703 మదింపులతో అసోం మూడో స్థానంలో ఉంది.

అభిలాష కలిగిన క్రీడాకారుల మదింపు ను 11 క్రీడాంశాలు - విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్ బాల్, హాకీ, కబడ్డి, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, మల్లయుద్ధం (రెస్లింగ్) లలో చేపట్టడమైంది. అన్నింటి కంటే ఎక్కువ మదింపులు అథ్లెటిక్స్ (13804) , ఫుట్ బాల్ (13483)లో జరిగాయి.

నోటీఫై చేసిన ప్రతిభా మదింపు కేంద్రాల ద్వారా దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా 20 లక్షల మదింపులను పూర్తి చేయాలనేది కెఐఆర్ టిఐ లక్ష్యం. ప్రతిభను అన్వేషించడం, మదింపు చేయడం అనే కార్యక్రమాన్ని ఈ స్థాయిలో చేపట్టడం భారతదేశంలో ఇది మొట్టమొదటి సారి. 2036 నాటికి ప్రపంచంలో 10 అగ్రగామి క్రీడప్రధానదేశాల సరసన, 2047 నాటికి అగ్రగామి 5 క్రీడా దేశాల సరసన నిలవాలని దేశం ఆకాంక్షిస్తున్న వేళ ఈ కార్యక్రమం తెర మీదకు వచ్చింది.

'క్రీడాకారులను కేంద్ర స్థానంలో నిలిపే' కార్యక్రమం కెఐఆర్ టిఐ. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పారదర్శకతకు ప్రాధాన్యాన్నిచ్చే ఎంపిక పద్ధతి తో ఈ కార్యక్రమం విశిష్టతను సంతరించుకొంది. వృద్ధి లోకి రావాలని కోరుకొంటున్న క్రీడాకారులలో వారి క్రీడా కౌశలాన్ని గుర్తించడానికి కృత్రిమ మేధ (ఎఐ), డేటా విశ్లేషణ లను ఉపయోగించడం జరుగుతున్నది.

కెఐఆర్ టిఐ కార్యక్రమాన్ని గురించి:

ఆధునిక ఐసిటి సాధనాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాల ఆధారంగా ఒక సమగ్ర ప్రతిభా గుర్తింపు వ్యవస్థను అభివృద్ధి పరచడానికి ఖేలో ఇండియా రైజింగ్ టేలెంట్ ఐడెంటిఫికేషన్ (కెఐఆర్ టిఐ.. 'కీర్తి') ని రూపొందించడమైంది. అట్టడుగు స్థాయిలో వున్న ప్రతిభను గుర్తించే పూర్తి ప్రక్రియను ఒకే వేదికను సమకూర్చడం ద్వారా సౌకర్యవంతంగా మార్చాలనేది దీని ఉద్దేశం.

క్రీడాకారులకు ప్రాధాన్యాన్ని ఇచ్చే దృష్టికోణం కెఐఆర్ టిఐ ప్రాజెక్టులో కీలకం; దీనిలో భాగంగా ప్రతి స్థాయిలో ప్రతిభను గుర్తించే ప్రక్రియను మరింత విస్తృతంగాను, అందరికీ అందుబాటులో ఉండే విధంగాను రూపొందించడమైంది.

ప్రాజెక్ట్ "కెఐఆర్ టిఐ" తన వికేంద్రీకృత ప్రక్రియ ద్వారా, ప్రతిభను గుర్తించి క్రీడలలో శ్రేష్ఠత్వాన్ని సాధించడంతో పాటు ఎక్కువ మందికి ప్రాతినిధ్యాన్ని కల్పించాలన్న ఖేలో ఇండియా పథకం లక్ష్యాలను రెండిటినీ సాధించడానికి తోడ్పడనుంది.

విస్తృత ప్రజా భాగస్వామ్యంతో సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట- కలెక్టర్ సృజన

అమరావతి, జులై 19 : డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని.. అదే విధంగా సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేసి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అన్నారు. శుక్రవారం విజయవాడ అర్బన్ పరిధిలోని రామకృష్ణాపురంలో విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తదితర విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఫ్రైడే-డ్రై డేలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను కలెక్టర్ సృజన పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ కింద చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మలేరియా, డెంగీ, చికున్గున్యా వ్యాధులకు కారణం.. దోమ; ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించండి-నీటి నిల్వలను ఖాళీ చేయండి.. అంటూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన ర్యాలీలోనూ పాల్గొన్నారు.

అనంతరం కలెక్టర్ సృజన మీడియాతో మాట్లాడుతూ? ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని.. వీటి బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రెండుమూడు నెలలపాటు ర్యాలీలు వంటివి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బుడమేరులో నీటి ప్రవాహం సరిగా ఉండేలా ప్రత్యేక యంత్రాల సహాయంతో గుర్రపు డెక్క, తూటికాడలను తొలగించడం జరుగుతోందన్నారు. వర్షపునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూసి.. వ్యాధులకు కారణమయ్యే దోమల బ్రీడింగ్ సోర్స్‌లను నాశనం చేయడం పైనా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. తాగిపడేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, మొక్కల కుండీలు వంటివాటితో పాటు మన పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు.

పంచాయతీరాజ్, మునిసిపల్, వైద్య ఆరోగ్య విభాగాలు వంటివి సీజనల్ వ్యాధుల కట్టడికి తమ బాధ్యతగా పెద్దఎత్తున నివారణ చర్యలు చేపడుతున్నాయని.. ప్రజలు కూడా భాగస్వాములై అవగాహన పెంపొందించుకొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ డా. ఎ.మహేశ్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్టులు) కేవీ నత్యవతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి జిల్లాలోనూ కంట్రోల్ రూమ్‌లు - కలెక్టర్లకు హోం మంత్రి ఆదేశం

-వరద ప్రభావిత ప్రాంత కలెక్టర్లకు హోం మంత్రి ఆదేశం
-ప్రాణ నష్టం లేకుండా చూడండి
-ప్రతి క్షణం అప్రమత్తతో ఉండండి..
-జగన్ లేఖలపై అనిత మండిపాటు

అమరావతి, జులై 19 :బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత నేడు అధికారులను అప్రమత్తం చేశారు. తిరుమల పర్యటనలో ఉన్న ఆమె అక్కడి నుంచే ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న . లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

జగన్ లేఖలు రాయడంపై ఫైర్

రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హోం మంత్రికి జగన్ లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. చిన్నాన్న వివేకా హత్య, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేయడం వంటి వాటిపై జగన్ లేఖ రాస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కాగా, జగన్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలే కాకుండా సామన్య ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డారని అనిత అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ అందరి కంటే ఎక్కువ ఇబ్బంది పడ్డారని తెలిపారు. వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని సంయమనం కోల్పోకుండా జగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత టీడీపీ, జనసేన కార్యకర్తలపై ఉందని చెప్పారు. వైసీపీ రెచ్చగొట్టినా ఎవరూ రెచ్చిపోవద్దని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే పని ఎవరూ చేయొద్దని అనిత చెప్పారు. అరాచక శక్తులను చట్టపరంగానే అణచివేస్తామని తెలిపారు. వైసీపీ పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని. దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు కూడా గత ప్రభుత్వ విధ్వంసం తాలూకా అవశేషాలేనని అన్నారు. శాంతిభద్రతలను సరిదిద్దేందుకు కొంత సమయం పడుతుందని చెప్పారు. చంద్రబాబు పాలన అంటేనే శాంతిభద్రతలకు భరోసా అని అన్నారు.

కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ వద్ద నుంచి సరికొత్త ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జులై 19 :పారిస్ ఒలింపిక్స్ సమీపిస్తున్న వేళ, 'ఖేలో ఇండియా రైజింగ్ టేలెంట్ ఐడెంటిఫికేషన్ (కెఐఆర్ టిఐ.. 'కీర్తి') పేరుతో ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు మరియు కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ నుంచి సరికొత్త ప్రోత్సాహం లభించనుంది. ఈ కార్యక్రమంలో రెండో దశను మంత్రి రేపు న్యూ ఢిల్లీలో ప్రారంభించనున్నారు. ఇంతకుముందు, కెఐఆర్ టిఐ ఒకటో దశ గత మార్చి 12న చండీగఢ్ లో ప్రారంభమైంది.

అన్ని రాష్ట్రాలను పరిగణనలోకి తీసుకొంటూ మదింపు కోసం జిల్లాను ఒక యూనిట్ గా తీసుకొని ఆర్థిక సంవత్సరం 2024-25 లో 20 లక్షల మదింపుల లక్ష్యాన్ని సాధించాలనే ఉద్దేశంతో డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యాన్ని ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో ప్రతి ఒక్క చిన్నారి చెంతకు క్రీడలను తీసుకుపోవడం, అంతిమంగా ఖేలో ఇండియా ఆవిష్కరించే పిరమిడ్ కోవకు చెందిన కార్యక్రమాల ద్వారా శ్రేష్ఠత్వాన్ని సాధించాలన్న గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దృష్టి కోణానికి అనుగుణంగా ఉంది.

కెఐఆర్ టిఐ మొదటి దశలో 28 రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు పరిధిలోని డెబ్బయ్ కేంద్రాలలో 3,62,683 రిజిస్ట్రేషన్ ల నుంచి సుమారు 51,000 మదింపులు జరిగాయి. ఖేలో ఇండియా కార్యక్రమాలలో ప్రతిసారి రాణించిన మహారాష్ట్ర లో 9,168 మదింపులు, హరియాణా లో 4820 మదింపులు జరిగాయి; ఈ రెండు రాష్ట్రాలలో మదింపులు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయి. 4703 మదింపులతో అసోం మూడో స్థానంలో ఉంది.

అభిలాష కలిగిన క్రీడాకారుల మదింపు ను 11 క్రీడాంశాలు - విలువిద్య, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఫుట్ బాల్, హాకీ, కబడ్డి, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, మల్లయుద్ధం (రెస్లింగ్) లలో చేపట్టడమైంది. అన్నింటి కంటే ఎక్కువ మదింపులు అథ్లెటిక్స్ (13804) , ఫుట్ బాల్ (13483)లో జరిగాయి.

నోటీఫై చేసిన ప్రతిభా మదింపు కేంద్రాల ద్వారా దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా 20 లక్షల మదింపులను పూర్తి చేయాలనేది కెఐఆర్ టిఐ లక్ష్యం. ప్రతిభను అన్వేషించడం, మదింపు చేయడం అనే కార్యక్రమాన్ని ఈ స్థాయిలో చేపట్టడం భారతదేశంలో ఇది మొట్టమొదటి సారి. 2036 నాటికి ప్రపంచంలో 10 అగ్రగామి క్రీడప్రధానదేశాల సరసన, 2047 నాటికి అగ్రగామి 5 క్రీడా దేశాల సరసన నిలవాలని దేశం ఆకాంక్షిస్తున్న వేళ ఈ కార్యక్రమం తెర మీదకు వచ్చింది.

'క్రీడాకారులను కేంద్ర స్థానంలో నిలిపే' కార్యక్రమం కెఐఆర్ టిఐ. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పారదర్శకతకు ప్రాధాన్యాన్నిచ్చే ఎంపిక పద్ధతి తో ఈ కార్యక్రమం విశిష్టతను సంతరించుకొంది. వృద్ధి లోకి రావాలని కోరుకొంటున్న క్రీడాకారులలో వారి క్రీడా కౌశలాన్ని గుర్తించడానికి కృత్రిమ మేధ (ఎఐ), డేటా విశ్లేషణ లను ఉపయోగించడం జరుగుతున్నది.

ఆధునిక ఐసిటి సాధనాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ విధానాల ఆధారంగా ఒక సమగ్ర ప్రతిభా గుర్తింపు వ్యవస్థను అభివృద్ధి పరచడానికి ఖేలో ఇండియా రైజింగ్ టేలెంట్ ఐడెంటిఫికేషన్ (కెఐఆర్ టిఐ.. 'కీర్తి') ని రూపొందించడమైంది. అట్టడుగు స్థాయిలో వున్న ప్రతిభను గుర్తించే పూర్తి ప్రక్రియను ఒకే వేదికను సమకూర్చడం ద్వారా సౌకర్యవంతంగా మార్చాలనేది దీని ఉద్దేశం.

గత ఏడు సంత్సరాలలో 'ఆపరేషన్ నన్హే ఫరిష్తే' కింద 84,119 మంది పిల్లలను రక్షించిన ఆర్.పి.ఎఫ్.

న్యూఢిల్లీ, జులై 19 :గత ఏడు సంవత్సరాలలో, వివిధ భారతీయ రైల్వే జోన్‌లలో ఆపదలో వున్న పిల్లలను రక్షించడం కోసం నిర్వహించే 'నన్హే ఫరిష్తే' ఆపరేషన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ముందంజలో ఉంది. గత ఏడు సంవత్సరాల్లో (2018- మే 2024), వివిధ స్టేషన్‌లు మరియు రైళ్లలో ప్రమాదంలో ఉన్న 84,119 మంది పిల్లలను ఆర్.పి.ఎఫ్. రక్షించి, వారికి ఎలాంటి హాని జరగకుండా నిరోధించినది.

'నన్హే ఫరిష్తే' కేవలం ఒక ఆపరేషన్ మాత్రమే కాదు; ప్రమాదకర పరిస్థితుల్లో వున్న వేలాది మంది పిల్లలకు ఇది లైఫ్‌లైన్ వంటిది. 2018 నుండి 2024 వరకు ఉన్న డేటా ఆర్.పి.ఎఫ్ యొక్క అచంచలమైన అంకితభావం, అనుకూలత, సహనశీలతకు నిదర్శనం. సమాజంలోని అత్యంత దుర్బలులైన బాలలను కాపాడడంలో ఆర్.పి.ఎఫ్. నిబద్ధతకు ప్రతి సహాయక చర్య ఒక నిదర్శనం.

2018 సంవత్సరం 'ఆపరేషన్ నన్హే ఫరిష్తే' కి ఒక మంచి ప్రారంభాన్ని ఇచ్చింది. ఆ సంవత్సరం, ఆర్.పి.ఎఫ్. మొత్తం 17,112 మంది బాలబాలికలను రక్షించింది. వీరిలో 13,187 మంది పారిపోయిన పిల్లలు కాగా, 2105 మంది తప్పిపోయినవారు, 1091 మంది పిల్లలు వదిలివేయబడినవారు, 400 మంది నిరాశ్రయులు, 87 మంది కిడ్నాప్ అయినవారు, 78 మంది మానసిక వికలాంగులు అలాగే 131 మంది వీధి బాలలుగా గుర్తించారు. ఇలాంటి కార్యక్రమ తక్షణ అవసరాన్ని తెలియజేసిన ఈ 2018 సంవత్సరం ఈ ఆపరేషన్ కోసం బలమైన పునాదిని వేసింది.

2019లోనూ, ఆర్.పి.ఎఫ్. ప్రయత్నాలు ఫలించడం కొనసాగింది, సంవత్సరం మొత్తం 15,932 మంది బాలబాలికలను రక్షించారు. ఇందులో 12,708 మంది పారిపోయిన పిల్లలు, 1454 మంది తప్పిపోయిన పిల్లలు, 1036 మంది వదిలివేయబడిన పిల్లలు, 350 మంది నిరాశ్రయులు, 56 మంది కిడ్నాప్ చేయబడినవారు, 123 మంది మానసిక వికలాంగులు అలాగే 171 మంది వీధి పిల్లలు ఉన్నారు. ఈ గణాంకాలు పిల్లలు పారిపోతున్న నిరంతర సమస్యను, వారి రక్షణ అవసరాన్ని తెలియజేస్తుంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా 2020 సంవత్సరం సవాలుగా మారింది, ఇది సాధారణ జీవితానికి అంతరాయం కలిగించింది మరియు కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆర్.పి.ఎఫ్. 5,011 మంది పిల్లలను రక్షించగలిగింది.

2021 లో, ఆర్.పి.ఎఫ్. ఆపరేషన్ వేగం పుంజుకుని 11,907 మంది పిల్లలను రక్షించింది. ఈ సంవత్సరం ఆచూకీ కనుగొన్న, రక్షించబడిన పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది, వారిలో 9601 మంది పారిపోయిన పిల్లలు, 961 మంది తప్పిపోయిన వారు, 648 మంది వదిలివేయబడిన వారు, 370 మంది నిరాశ్రయులు, 78 మంది కిడ్నాప్ అయినవారు, 82 మంది మానసిక వికలాంగులు అలాగే 123 మంది వీధి బాలలు ఉన్నారు.

2022లో, 17,756 మంది పిల్లలు రక్షించబడం ఆర్.పి.ఎఫ్. నిబద్ధతకు నిదర్శనం, ఇది ఇటీవ నమోదైన వాటిలో అత్యధికం. ఆ సంవత్సరంలో అధిక సంఖ్యలో పారిపోయిన, తప్పిపోయిన పిల్లల ఆచూకీ కనుగొని అవసరమైన సంరక్షణ, భద్రత వారికి కల్పించారు. వీరిలో 14,603 మంది పారిపోయిన పిల్లలు, 1156 మంది తప్పిపోయిన వారు, 1035 మంది వదిలివేయబడిన వారు, 384 మంది నిరుపేదలు, 161 మంది కిడ్నాప్ అయినవారు, 86 మంది మానసిక వికలాంగులు, 212 మంది వీధి బాలలు ఉన్నారు. వివిధ రైల్వే జోన్‌లలో అవగాహన పెంచడం, మరింత సమన్వయంతో పనిచేయడం ద్వారా ఈ ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి.2023 సంవత్సరంలో, ఆర్. పి.ఎఫ్. 11,794 మంది పిల్లలను రక్షించగలిగింది.

వీరిలో 8916 మంది పారిపోయిన పిల్లలు, 986 మంది తప్పిపోయిన వారు, 1055 మంది వెనుకబడిన వారు, 236 మంది నిరాశ్రయులు, 156 మంది కిడ్నాప్ అయినవారు, 112 మంది మానసిక వికలాంగులు అలాగే 237 మంది పిల్లలు వీధి బాలలు ఉన్నారు, ఇలాంటి పిల్లల భద్రత మరియు శ్రేయస్సు విషయంలో ఆర్.పి.ఎఫ్. కీలక పాత్ర పోషిస్తూనే ఉంది.

2024 మొదటి ఐదు నెలల్లో, ఇప్పటికే 4,607 మంది పిల్లలను ఆర్.పి.ఎఫ్. రక్షించింది. ఇంత తక్కువ కాలంలో 3430 మంది పారిపోయిన పిల్లలు రక్షించబడడం ఆపరేషన్ 'నన్హే ఫరిష్తే' వల్ల ఆర్.పి.ఎఫ్. నిరంతర నిబద్ధతను సూచిస్తున్నది. పారిపోయి వస్తున్న పిల్లల నిరంతర సమస్యను అలాగే వాటిని పరిష్కరించడంలో ఆర్.పి.ఎఫ్. అంకిత భావంతో చేస్తున్న కృషిని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి.

వారి ప్రయత్నాల ద్వారా, ఆర్.పి.ఎఫ్. పిల్లలను రక్షించడమే కాకుండా, పారిపోయిన, తప్పిపోయిన పిల్లల ఇబ్బందులను గురించి అవగాహన పెంచింది, తదుపరి చర్యల కోసం సంబంధీకులందరి మద్దతును పొందే ప్రయత్నాలు చేస్తున్నది. కొత్త సవాళ్లను స్వీకరిస్తూ, భారతదేశంలోని విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌లో పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేస్తూ ఈ ఆపరేషన్ నిరంతరం ముందుకు సాగుతూ ఉంది.

ట్రాక్ చైల్డ్ పోర్టల్ బాధిత పిల్లల గురించి సమగ్ర వివరాలను కలిగి ఉంది. భారతీయ రైల్వే 135 రైల్వే స్టేషన్లలో పిల్లల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ద్వారా రక్షించబడిన పిల్లలను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగిస్తారు, వారు ఈ పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు.

ఈ పుస్తకాలు భావి తరాలకు గొప్ప సంగ్రహాలు

- కేంద్ర సహాయ మంత్రి డా. ఎల్ మురుగన్

న్యూఢిల్లీ, జులై 19 :కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ 'వింగ్స్ టు అవర్ హోప్స్ ? మొదటి సంపుటి (ఇంగ్లిష్, హిందీ)', 'రాష్ట్రపతి భవన్: హెరిటేజ్ మీట్స్ ది ప్రెజెంట్', 'కహానీ రాష్ట్రపతి భవన్ కీ' నాలుగు పుస్తకాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్, సమాచార ప్రసార కార్యదర్శి శ్రీ సంజయ్ జాజుతో కలిసి ఈ రోజు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, నేడు విడుదలైన పుస్తకాలు భారత గణతంత్రానికి ప్రతీక అయిన రాష్ట్రపతి భవన్ ఘనమైన వారసత్వ సంపద అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత ప్రసంగాల సంకలనం మన ప్రజాస్వామ్యానికి, యావత్సమాజానికి ఒక నిధి. మహిళలు, అనుసూచిత కులాలు, అనుసూచిత తెగలు, ఇతర అణగారిన వర్గాలు, రైతులు, సాయుధ దళాలు, యువత సహా దేశ ప్రజలందరిపైనా రాష్ట్రపతి ముర్ము ఆత్మీయతా భావానికి ఈ సంకలనం సమర్థవంతమైన వ్యక్తీకరణ. ఈ పుస్తకం ముఖచిత్రంపై ఉన్న చిత్రం, శీర్షిక మన ప్రజాస్వామ్య చరిత్రను ప్రతిబింబిస్తాయి.

ప్రతి భారతీయుడిని ఆశతో, ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ఈ పుస్తకాల్లోని సందేశం ప్రేరేపిస్తుంది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అంశాలపై ముఖ్యమైన దృక్కోణాలను తాను గమనించానని మంత్రి చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగాల సంకలనాన్ని చదివితే దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సవాళ్లు; విజయాల దిశగా ప్రస్థానం, స్వావలంబన కార్యక్రమాలపై మన దృక్పథం విస్తృతమవుతుందని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ చౌహాన్ తెలిపారు.

ఈ పుస్తకాలను ప్రచురించిన ప్రచురణల విభాగాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అభినందించారు. ప్రజాప్రయో జనాలకు సంబంధించిన వివిధ అంశాలపై క్రమం తప్పకుండా పుస్తకాలను వెలువరించిన ఘనత ఈ విభాగానికి దక్కుతుందన్నారు. ఆవిష్కృతమవుతున్న పుస్తకాల గురించి చెప్తూ, వివిధ అంశాలపై రాష్ట్రపతి భావాలకు ఇవి అత్యంత ప్రామాణికమైన సంకలనాలని, రాబోయే తరాలకు గొప్ప సంగ్రహంగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

కార్యక్రమ అనంతరం, ఈ పుస్తకప్రతిని ప్రముఖులు రాష్ట్రపతికి అందజేశారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన పదవీకాలంలో తొలి ఏడాది వివిధ సందర్భాల్లో చేసిన ప్రసంగాలు వింగ్స్ టు అవర్ హోప్స్ పుస్తకంలో ఉన్నాయి. ఈ సమయంలో 2022 జూలై - 2023 జూలై మధ్య రాష్ట్రపతి ముర్ము అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. తన నిరాడంబరత, చింతనాశీలత, ప్రతిభ ద్వారా దేశ ప్రజలకు చేరువయ్యారు. దేశ గమనంలోని వివిధ అంశాలను స్పృశించడమే కాకుండా, ప్రజల్లో ఆశను కల్పిస్తూ వారికి చేరువయ్యే రాష్ట్రపతి సహజ స్వాభావికతను కూడా ఈ ప్రసంగాలు చాటుతున్నాయి.

ప్రచురణల విభాగం ప్రచురించిన ఈ పుస్తకంలో 75 ప్రసంగాలున్నాయి. వాటిని 11 భాగాలుగా విభజించారు. అవి ? జాతినుద్దేశించి చేసిన ప్రసంగాలు, విద్య- సాధికారతకు కీలకం, కర్తవ్య పథ్ లో ప్రభుత్వోద్యోగులకు మార్గనిర్దేశం, మన దళాలు- మనకు గర్వకారణం; రాజ్యాంగ, న్యాయ స్ఫూర్తి; శ్రేష్ఠతకు ప్రోత్సాహకం, అంతర్జాతీయ అంశాలు, వైవిధ్యం-సుసంపన్నమైన సాంస

రైతన్న సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణ - ఎమ్మెల్యే వంశీకృష్ణ

మహబూబ్‌నగర్, జులై 19 :రైతు సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచి, దేశ చరిత్రలోనే కాంగ్రెస్ పార్టీ నిలిచిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు రుణమాఫీ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి బస్టాండ్ వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి ఎద్దుల బండ్లలో వచ్చిన రైతులతో కలిసి రైతు కృతజ్ఞతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియా, రాహుల్ గాంధీలు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణ మాఫీ చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని చరిత్ర తిరగ రాశారన్నారు.

రైతు రుణ మాఫీ దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవతరించిన నాటి నుంటి నేటి వరకు గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసామని బూటకపు, కల్లిబొల్లి మాటలతో రైతాంగాన్ని మోసగించాయన్నారు. త్వరలోనే రైతులకు హెల్త్ కార్డులు కూడా ముఖ్యమంత్రి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ మాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేటు జి.రాజేందర్, బిక్కుమాండ్ల రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదకొండు మంది నావికులతో కేరళ తీరం ఆవల చిక్కుకున్న భారతీయ నౌకను రక్షించిన భారతీయ తీర రక్షక దళం

న్యూఢిల్లీ, జులై 19 :భారీ వర్షం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కేరళ కొచ్చి తీరానికి 80 నాటికల్ మైళ్ళ దూరంలో, సముద్రంలో చిక్కుకున్న 11 సభ్యుల భారతీయ నౌక ఐ ఎఫ్ బీ 'ఆమ్నీ' ని వాయు-నౌకా మార్గాల ద్వారా చేపట్టిన సమన్వయ రక్షణ ఆపరేషన్లో భారతీయ తీర రక్షక దళం (ఐసీజీ) రక్షించింది. నౌకలోని కీలక భాగంలో ఏర్పడ్డ పగులు వల్ల మునక ప్రమాదంలో పడి, నౌక ముందుకు కదలలేని పరిస్థితి వల్ల సిబ్బందికి ముప్పు ఏర్పడింది.

తీరప్రాంత పహరాలో నిమగ్నమైన ఐసీజీ డోర్నియర్ విమానం 2024, జులై 16 రాత్రి ప్రమాదంలో చిక్కుకున్న ఐ ఎఫ్ బీ ఆచూకీ కనుగొంది. వెంటనే గస్తీ లో ఉన్న ఐసీజీ పడవ 'సక్షం' ను ఐసీజీ జిల్లా కేంద్రం నంబర్ 4 (కేరళలోని మాహే) నుండి సహాయక చర్య నిమిత్తం మళ్లించడమే కాక , అదనపు సహాయార్థం మరో ఐసీజీ పడవ 'అభినవ్', అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ ను కూడా రంగంలోకి దింపారు.

బాలమర్తి పాండుకు ఘన నివాళులు

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం లాలాపురం గ్రామానికి చెందిన బాలమర్తి పాండు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పాపగంటి చిన్నబాబు, రంజిత్, కిరణ్, మురళి, నాగేశ్వర రావు, నాయుడు, నరేష్, కావూరి శీను, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గత ఏడు సంత్సరాలలో 'ఆపరేషన్ నన్హే ఫరిష్తే' కింద 84,119 మంది పిల్లలను రక్షించిన ఆర్.పి.ఎఫ్.

న్యూఢిల్లీ, జులై 19 :గత ఏడు సంవత్సరాలలో, వివిధ భారతీయ రైల్వే జోన్‌లలో ఆపదలో వున్న పిల్లలను రక్షించడం కోసం నిర్వహించే 'నన్హే ఫరిష్తే' ఆపరేషన్‌లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ముందంజలో ఉంది. గత ఏడు సంవత్సరాల్లో (2018- మే 2024), వివిధ స్టేషన్‌లు మరియు రైళ్లలో ప్రమాదంలో ఉన్న 84,119 మంది పిల్లలను ఆర్.పి.ఎఫ్. రక్షించి, వారికి ఎలాంటి హాని జరగకుండా నిరోధించినది.

'నన్హే ఫరిష్తే' కేవలం ఒక ఆపరేషన్ మాత్రమే కాదు; ప్రమాదకర పరిస్థితుల్లో వున్న వేలాది మంది పిల్లలకు ఇది లైఫ్‌లైన్ వంటిది. 2018 నుండి 2024 వరకు ఉన్న డేటా ఆర్.పి.ఎఫ్ యొక్క అచంచలమైన అంకితభావం, అనుకూలత, సహనశీలతకు నిదర్శనం. సమాజంలోని అత్యంత దుర్బలులైన బాలలను కాపాడడంలో ఆర్.పి.ఎఫ్. నిబద్ధతకు ప్రతి సహాయక చర్య ఒక నిదర్శనం.

2018 సంవత్సరం 'ఆపరేషన్ నన్హే ఫరిష్తే' కి ఒక మంచి ప్రారంభాన్ని ఇచ్చింది. ఆ సంవత్సరం, ఆర్.పి.ఎఫ్. మొత్తం 17,112 మంది బాలబాలికలను రక్షించింది. వీరిలో 13,187 మంది పారిపోయిన పిల్లలు కాగా, 2105 మంది తప్పిపోయినవారు, 1091 మంది పిల్లలు వదిలివేయబడినవారు, 400 మంది నిరాశ్రయులు, 87 మంది కిడ్నాప్ అయినవారు, 78 మంది మానసిక వికలాంగులు అలాగే 131 మంది వీధి బాలలుగా గుర్తించారు. ఇలాంటి కార్యక్రమ తక్షణ అవసరాన్ని తెలియజేసిన ఈ 2018 సంవత్సరం ఈ ఆపరేషన్ కోసం బలమైన పునాదిని వేసింది.

2019లోనూ, ఆర్.పి.ఎఫ్. ప్రయత్నాలు ఫలించడం కొనసాగింది, సంవత్సరం మొత్తం 15,932 మంది బాలబాలికలను రక్షించారు. ఇందులో 12,708 మంది పారిపోయిన పిల్లలు, 1454 మంది తప్పిపోయిన పిల్లలు, 1036 మంది వదిలివేయబడిన పిల్లలు, 350 మంది నిరాశ్రయులు, 56 మంది కిడ్నాప్ చేయబడినవారు, 123 మంది మానసిక వికలాంగులు అలాగే 171 మంది వీధి పిల్లలు ఉన్నారు. ఈ గణాంకాలు పిల్లలు పారిపోతున్న నిరంతర సమస్యను, వారి రక్షణ అవసరాన్ని తెలియజేస్తుంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా 2020 సంవత్సరం సవాలుగా మారింది, ఇది సాధారణ జీవితానికి అంతరాయం కలిగించింది మరియు కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆర్.పి.ఎఫ్. 5,011 మంది పిల్లలను రక్షించగలిగింది.

2021 లో, ఆర్.పి.ఎఫ్. ఆపరేషన్ వేగం పుంజుకుని 11,907 మంది పిల్లలను రక్షించింది. ఈ సంవత్సరం ఆచూకీ కనుగొన్న, రక్షించబడిన పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది, వారిలో 9601 మంది పారిపోయిన పిల్లలు, 961 మంది తప్పిపోయిన వారు, 648 మంది వదిలివేయబడిన వారు, 370 మంది నిరాశ్రయులు, 78 మంది కిడ్నాప్ అయినవారు, 82 మంది మానసిక వికలాంగులు అలాగే 123 మంది వీధి బాలలు ఉన్నారు.

2022లో, 17,756 మంది పిల్లలు రక్షించబడం ఆర్.పి.ఎఫ్. నిబద్ధతకు నిదర్శనం, ఇది ఇటీవ నమోదైన వాటిలో అత్యధికం. ఆ సంవత్సరంలో అధిక సంఖ్యలో పారిపోయిన, తప్పిపోయిన పిల్లల ఆచూకీ కనుగొని అవసరమైన సంరక్షణ, భద్రత వారికి కల్పించారు. వీరిలో 14,603 మంది పారిపోయిన పిల్లలు, 1156 మంది తప్పిపోయిన వారు, 1035 మంది వదిలివేయబడిన వారు, 384 మంది నిరుపేదలు, 161 మంది కిడ్నాప్ అయినవారు, 86 మంది మానసిక వికలాంగులు, 212 మంది వీధి బాలలు ఉన్నారు. వివిధ రైల్వే జోన్‌లలో అవగాహన పెంచడం, మరింత సమన్వయంతో పనిచేయడం ద్వారా ఈ ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయి.

2023 సంవత్సరంలో, ఆర్.పి.ఎఫ్. 11,794 మంది పిల్లలను రక్షించగలిగింది. వీరిలో 8916 మంది పారిపోయిన పిల్లలు, 986 మంది తప్పిపోయిన వారు, 1055 మంది వెనుకబడిన వారు, 236 మంది నిరాశ్రయులు, 156 మంది కిడ్నాప్ అయినవారు, 112 మంది మానసిక వికలాంగులు అలాగే 237 మంది పిల్లలు వీధి బాలలు ఉన్నారు, ఇలాంటి పిల్లల భద్రత మరియు శ్రేయస్సు విషయంలో ఆర్.పి.ఎఫ్. కీలక పాత్ర పోషిస్తూనే ఉంది.

2024 మొదటి ఐదు నెలల్లో, ఇప్పటికే 4,607 మంది పిల్లలను ఆర్.పి.ఎఫ్. రక్షించింది. ఇంత తక్కువ కాలంలో 3430 మంది పారిపోయిన పిల్లలు రక్షించబడడం ఆపరేషన్ 'నన్హే ఫరిష్తే' పట్ల ఆర్.పి.ఎఫ్. నిరంతర నిబద్ధతను సూచిస్తున్నది. పారిపోయి వస్తున్న పిల్లల నిరంతర సమస్యను అలాగే వాటిని పరిష్కరించడంలో ఆర్.పి.ఎఫ్. అంకిత భావంతో చేస్తున్న కృషిని ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి.

వారి ప్రయత్నాల ద్వారా, ఆర్.పి.ఎఫ్. పిల్లలను రక్షించడమే కాకుండా, పారిపోయిన, తప్పిపోయిన పిల్లల ఇబ్బందులను గురించి అవగాహన పెంచింది, తదుపరి చర్యల కోసం సంబంధీకులందరి మద్దతును పొందే ప్రయత్నాలు చేస్తున్నది. కొత్త సవాళ్లను స్వీకరిస్తూ, భారతదేశంలోని విస్తారమైన రైల్వే నెట్‌వర్క్‌లో పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేస్తూ ఈ ఆపరేషన్ నిరంతరం ముందుకు సాగుతూ ఉంది.

ట్రాక్ చైల్డ్ పోర్టల్ బాధిత పిల్లల గురించి సమగ్ర వివరాలను కలిగి ఉంది. భారతీయ రైల్వే 135 రైల్వే స్టేషన్లలో పిల్లల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) ద్వారా రక్షించబడిన పిల్లలను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగిస్తారు, వారు ఈ పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు.

కర్నూలు రేంజ్ నూతన డీఐజీగా డాక్టర్ కోయ ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ

కర్నూలు , జులై 19 : కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఏఆర్ పోలీసు సిబ్బందిచే డిఐజి గౌరవ వందనం స్వీకరించారు. పురోహితులు డిఐజికి ఆశీస్సులు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ? కర్నూలు రేంజ్ డిఐజిగా రాయలసీమకు రావడం ఇదే మొదటిసారి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిర్వహణకు కర్నూలు రేంజ్ పరిధిలోని 4 (కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య) జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఒక టీమ్ వర్క్ గా పని చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

విశాఖపట్నం రూరల్, డిసిపి లా అండ్ ఆర్డర్ విజయవాడ సిటి, సీ పోర్టు డైరెక్టర్ కాకినాడ, ప్రకాశం జిల్లా, గుంతకల్ రైల్వే, పోలీసు ట్రాన్స్ పోర్టు ఆర్గనైజేషన్ , 16 బెటాలియన్ కమాండెంట్ విశాఖ పట్నం, ఆక్టోపస్, పోలీసు ట్రాన్స్ ఆర్గనైజేషన్ లలో ఎస్పీగా పని చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర సాధారణ ఐపియస్ ల బదిలీల్లో భాగంగా గ్రేహౌండ్స్ లో డిఐజి గా పని చేస్తూ బదిలీ పై కర్నూలు రేంజ్ డిఐజిగా డాక్టర్ కోయ ప్రవీణ్ ఈ రోజు రావడం జరిగింది.

కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , కడప జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు , అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ , అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు ఉన్నారు.

పుచ్చకాయల వీరభద్రంకు ఓబిసి సెల్ తరపున ఘన సన్మానం



ఖమ్మం, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో పుచ్చకాయల వీరభద్రుని నగరంలోని డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. కామేపల్లి సొసైటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బీసీ పక్షపాతి ఖమ్మం జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రంకి పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ...పుచ్చకాయల వీరభద్రం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతూ అంచెలంచలుగా ఎదిగి పార్టీ గెలుపులో కీలక పాత్ర పార్టీ అప్పజెప్పిన ప్రతి పనిని విజయవంతంగా పూర్తి చేసి పార్టీ అభివృద్ధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు బీసీలకు అందే విషయంలో విజయవంతంగా పనిచేశారు. భవిష్యత్తులో మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తుపాకుల మధుసేశ్వర రావు, రేఖ శ్రీనివాస్, గీత శీను, మరాటీ రేగు రవీందర్, మేచిని రామకృష్ణ, బొమ్మని ప్రసాద్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, షర్టు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక అధికారిత శిబిరాన్ని' బదాయూన్‌లో ప్రారంభించనున్న శ్రీ బి.ఎల్. వర్మ

న్యూఢిల్లీ, జులై 19 :'సామాజిక అధికారిత శిబిరాన్ని' కేంద్ర సామాజిక న్యాయం- సాధికారిత శాఖ సహాయ మంత్రి శ్రీ బి.ఎల్. వర్మ రేపు ఉత్తర్ ప్రదేశ్ లోని బదాయూన్ లో పోలీస్ లైన్ మైదానం లో ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని ముందుగా గుర్తించిన 791 మంది దివ్యాంగులకు వివిధ సహాయక పరికరాలను పంపిణీ చేయడానికి ఏర్పాటు చేయడమైంది. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం- సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని దివ్యాంగజనుల సాధికారిత విభాగం (డిఇపిడబ్ల్యుడి) అమలు చేస్తున్న 'సహాయక సాధనాలు, ఉపకరణాల కొనుగోలు/అమరిక కోసం దివ్యాంగజనులకు సహాయం' (ఎడిఐపి) పథకం లో భాగంగా ఈ శిబిరాన్ని నిర్వహించనున్నారు.

స్థానిక ప్రజాప్రతినిధుల, ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగనుంది. శారీరిక అశక్తతతో బాధలు పడుతున్న వ్యక్తులకు సమానా వకాశాలను అందించి, వారు ఫలప్రదమైన, సురక్షయుక్తమైన, గౌరవ పూర్వకమైన జీవనాన్ని గడపడానికి ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమం దివ్యాంగులకు సాధికారిత ను కల్పించడం పట్ల ప్రభుత్వానికి గల నిబద్ధత కు నిదర్శనం. దివ్యాంగులకు పంపిణీ చేయనున్న సహాయక ఉపకరణాలలో యంత్రం సాయంతో నడిచే మూడు చక్రాల వాహనాలు, చేతులతో నడుపుకో గలిగి న మూడు చక్రాల వాహనాలు, ఉపయోగించిన తరువాత మడత పెట్టుకోదగ్గ చక్రాల కుర్చీలు, నడకకు సాయపడే వాకర్ లు, నడకలో ఊతాన్ని ఇచ్చే చేతికర్రలు, చూపుడు శక్తి లోపించిన వారికి పనికి వచ్చే బ్రెయిలీ వస్తు సామగ్రి, సెన్సర్ ఆధారంగా పనిచేసే ఎలక్ట్రానిక్ 'సుగమ్య' కేన్ లు,రోలెటర్ లు, చెవుల వెనుక ధరించేందుకు తగిన వినికిడి శక్తినిచ్చే (బి.టి.ఇ,) పరికరాలు, సి.పి. చైర్ లు, స్మార్ట్ ఫోన్ లు, కృత్రిమ అవయవాలు వంటివి ఉన్నాయి. లబ్ధిదారులకు ఆత్మనిర్భరతను ప్రసాదించడం, వారిని సమాజ ప్రధాన స్రవంతిలో మమేకం చేసి శక్తివంతులుగా తీర్చిదిద్దడం ఈ ఉపకరణాల పంపిణీ ఉద్దేశం. ఈ శిబిరాన్ని డిఇపిడబ్ల్యుడి కి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ ది ఆర్టిఫి షల్ లిమ్స్ మేన్యుఫేక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఎల్ఐఎమ్ సిఒ) బదాయూన్ జిల్లా పాలన యంత్రాంగంసహకారంతో నిర్వహించ నుంది.

వైద్యారోగ్య పర్యాటకానికి భారతదేశం అత్యంత డిమాండ్ ఉన్న గమ్యస్థానం,

నివారణ ఆరోగ్య సంరక్షణలో మందువరుసలో ఉన్న దేశాల్లో ఒకటి

న్యూఢిల్లీ, జులై 19 :తాజ్ హోటల్‌లో జరిగిన ''అమెరికన్ ఛాంబర్ ఆఫ్ ఇండియా'' (ఏఎంసీహెచ్ఏఎమ్) రెండో "ఆరోగ్య సంరక్షణ సదస్సు" లో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగించారు.

తక్కువ ఖర్చులో సమర్థ బయోమాన్యుఫ్యాక్చరింగ్‌తో పాటు అందుబాటు ధరల్లో ఆరోగ్య సంరక్షణ గమ్యస్థానంగా భారతను వర్ణించారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), భూ విజ్ఞాన సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), ప్రధానమంత్రి కార్యాలయం, అణుశక్తి విభాగం, అంతరిక్ష శాఖ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తన ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ.. "ఈ కీలకమైన ఆరోగ్య సంరక్షణ సదస్సును నిర్వహించి నందుకు, భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ దార్శనికతను వివరించడానికి నన్ను ఆహ్వానించినందుకు ఆమెరికన్ ఛాంబర్ ఆఫ్ ఇండియాకు నా కృతజ్ఞతలు'' అని అన్నారు. ఆరోగ్యరంగానికి సంబంధించి సోదరసోదరీమణులు హాజరైన ఈ సమావేశంలో పాల్గొనడం, తనకు ఆసక్తి ఉన్న ఆరోగ్య అంశం గురించి చర్చించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

వైద్యరంగంలో మూడు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానం ఉన్న మంత్రి స్వయంగా ప్రఖ్యాత ఎండోక్రైనాలజిస్ట్ కావడం గమనార్హం. జీవక్రియ రుగ్మతలు భారం పెరగటం, విస్తృత వ్యాధులకు సంబంధించి అది విసురుతున్న సవాళ్లు, ఆయుర్దాయం పెరగటంతో పెరుగుతున్న వ్యాధులకు సంబంధించి నొక్కి చెప్పారు.

'యాక్సిలరేటింగ్ ఇన్నోవేటివ్ అండ్ యాక్సెసబుల్ హెల్త్ కేర్: టెక్నాలజీ' అనే ఈ సదస్సు ఇతివృత్తాన్ని మంత్రి ప్రశంసించారు. భారతదేశంలో సమకాలీన ఆరోగ్య సమస్యలు, అందరికీ అందుబాటు ధరల్లో ఆరోగ్య సంరక్షణను ఇచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఈ ఇతివృత్తం చాలా సముచితమని అన్నారు.

ఆరోగ్య సంరక్షణలో అమెరికా-భారత్ భాగస్వామ్యం బలోపేతంపై చర్చించడానికి ఆరోగ్య సంరక్షణ నిపుణులు, సాంకేతిక నిపుణులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ ప్రతినిధులను ఒక్క దగ్గరికి తీసుకురావటంలో ఈ రకమైన శిఖరాగ్ర సమావేశాలు కీలక పాత్ర పోషిస్తాయని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రధానంగా ప్రస్తావించారు.

ఇటీవలి కాలంలో ఆరోగ్య సంరక్షణలో వచ్చిన మార్పుల గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, "అంటువ్యాధుల నిర్మూలన, వ్యాపించని వ్యాధులను తగ్గించడం, ఆరోగ్య సూచికలను అభివృద్ధి చేయడం, స్థిరమైన పురోగతి సాధించడంతో ఆరోగ్యకరమైన భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోడీకి దూరదృష్టి ఉంది" అని అన్నారు. "కొవిడ్ మహమ్మారి సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని భారత్ చేపట్టింది. అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ ప్రతి పౌరుడి హక్కు అని మోడీ ప్రభుత్వం 3.0 గట్టిగా విశ్వసిస్తుందన్న విషయాన్ని ఇది తెలుపుతోంది" అని వ్యాఖ్యానించారు.

"ప్రజలు వైద్య సదుపాయాల కోసం ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లే రోజులు పోయాయి. ఇప్పుడు భారతదేశం ఒక వైద్యారోగ్య కేంద్రంగా మారింది. వైద్యారోగ్య పర్యాటకానికి అత్యంత డిమాండ్ ఉన్న గమ్యస్థానంగా, నివారణ ఆరోగ్యసంరక్షణలో ముందు వరుసలో ఉన్న దేశాలలో ఒకటిగా ఉంది." శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి చెప్పిన దాని ప్రకారం గత దశాబ్దంలో ప్రభుత్వానికి ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యతగా ఉంది. పౌరులకు నగదు రహిత వైద్యం అందించే ఆయుష్మాన్ కార్డు వంటి విజయాలను ఆయన గుర్తు చేశారు. డిజిటల్ హెల్త్‌కేర్ మిషన్, పీఎం జన ఔషధి? ఆయుష్ వంటి ఇతర వైద్య విభాగాలతో వీటి అనుసంధానం గురించి కూడా ఆయన మాట్లాడారు.

అందరూ సమానంగా ఆరోగ్య సంరక్షణ అందేలా చూడటంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఏంఎల్) టూల్స్ ఇంటిగ్రేట్ చేయటం ద్వారా ఉపయోగించే సాంకేతికత మన సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుంది. అంతేకాకుండా నిరీక్షణ సమయాలను తగ్గించవచ్చు, ఆరోగ్య సంరక్షణను అందరికి అందంచే విషయంలో పూర్తి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. టెలీమెడిసిన్‌తో తన అనుభవాన్ని పంచుకున్న మంత్రి? ఇది ఆరోగ్య సంరక్షణను మార్చిన విధానం, జమ్మూ కశ్మీర్‌లో మారుమూల గ్రామాలకు కూడా సేవలను అందుబాటులోకి తెచ్చిన తీరును తెలిపారు.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సహకారం పెరగాలని మంత్రి కోరారు. ప్రజారోగ్యం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో ప్రైవేటు భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యం. ఒక సమాజంగా మనం సరైన దిశలో అడుగులు వేయాలి. అంతరిక్ష రంగం తలుపులు తెరవటం వల్ల కొన్ని నెలల్లోనే రూ. 1,000 కోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడులు వచ్చాయని, 2022లో ఒక్క స్టార్టప్ మాత్రమే ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 200కు పైకి చేరిందని, వాటికి అంతర్జాతీయ స్థాయి సామర్థ్యం ఉందని అన్నారు.

ట్రాన్స్‌లేషనల్ ఆరోగ్య సంరక్షణలో పరిశోధన, అభివృద్ధిని పెంపొందించడంలో బయోటెక్నాలజీ విభాగం చేస్తున్న కృషిని, ఆ విభాగం సాధించిన విజయాలను మంత్రి గుర్తు చేశారు. బయో మాన్యుఫాక్చరింగ్, బయో ఫౌండ్రీ 2014లో 13 బిలియన్ డాలర్ల నుంచి 2024 నాటికి 130 బిలియన్ డాలర్లకు అనగా 10 రెట్లు పెరిగిందన్నారు.

ఫార్మాసూటికల్ రంగ శక్తిని ప్రధాంగా ప్రస్తావిస్తూ.. ''యూఎస్ఏలో ప్రతి పది ప్రిస్క్రిప్షన్లలో నాలుగింటిని భారతదేశం సరఫరా చేస్తుంది, ఇది మన ఫార్మాసూటికల్ తయారీ సామర్థ్యాలను తెలుపుతుంది" అని అన్నారు. భారత్, అమెరికాల మధ్య భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఏఎంసీహెచ్ఏఎం సీఈఓ, డైరెక్టర్ జనరల్ శ్రీమతి రంజన ఖన్నా...ఏఎంసీహెచ్ఏఎం ఛైర్మన్ ఉ హెపీ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ శ్రీ సోమ్ సత్సంగి.. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజీవ్ సింగ్ రఘువంశీ.. బోస్టన్ సైంటిఫిక్ ఇండియా ఉపఖండం వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ మదన్ కృష్ణన్.. విప్రో జీఈ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ చైతన్య శరవతే కూడా ఈ సదస్సులో పాల్గొన్నారు.

ప్రతి జిల్లాలోనూ కంట్రోల్ రూమ్‌లు.. కలెక్టర్లకు హోం మంత్రి ఆదేశం

-వరద ప్రభావిత ప్రాంత కలెక్టర్లకు హోం మంత్రి ఆదేశం
-ప్రాణ నష్టం లేకుండా చూడండి
-ప్రతి క్షణం అప్రమత్తతో ఉండండి..
-జగన్ లేఖలపై అనిత మండిపాటు

అమరావతి, జులై 19 :బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత నేడు అధికారులను అప్రమత్తం చేశారు. తిరుమల పర్యటనలో ఉన్న ఆమె అక్కడి నుంచే ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న . లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలపై రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హోం మంత్రికి జగన్ లేఖ రాయడం హాస్యాస్పదంగా ఉందని చెప్పారు. చిన్నాన్న వివేకా హత్య, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి దోర్ డెలివరీ చేయడం వంటి వాటిపై జగన్ లేఖ రాస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. కాగా, జగన్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలే కాకుండా సామన్య ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డారని అనిత అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ అందరి కంటే ఎక్కువ ఇబ్బంది పడ్డారని తెలిపారు. వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని? సంయమనం కోల్పోకుండా జగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత టీడీపీ, జనసేన కార్యకర్తలపై ఉందని చెప్పారు. వైసీపీ రెచ్చగొట్టినా ఎవరూ రెచ్చిపోవద్దని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీ

జాతీయ యువజన అవార్డులు, జాతీయ సేవా పథకం అవార్డు విజేతలతో సంభాషించిన కేంద్ర మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ.

న్యూఢిల్లీ, జులై 19 :కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, బుధవారం కొత్తఢిల్లీలో జాతీయ యువజన అవార్డు విజేతలు, జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్.) అవార్డు విజేతలతో సమావేశమయ్యారు. వారు సాధించిన విజయాలను అభినందించడంతోపాటు , మైభారత్ ప్లాట్ ఫాంను మరింత మెరుగుగా తీర్చిదిద్దేందుకు, భారతదేశ యువతకు ఇది మరింత ప్రయోజనకరంగాఉండేలా చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సందర్భంగామంత్రి వారితో చర్చించారు. జాతీయ యువజన అవార్డు విజేతలు, ఎన్.ఎస్.ఎస్ అవార్డు విజేతల కృషిని కేంద్ర మంత్రి డాక్టర్ మాండవీయ అభినందించారు.దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఈ విజేతలు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల(ఎస్డిజి) సాధన, వాతావరణ మార్పులు, పట్టణ ప్రణాళిక, యువజన సాధికారత, మాదక ద్రవ్యాల నిరోధానికి వారు విశేషంగా కృషి చేశారని మంత్రి కొనియాడారు. దేశ ఉజ్వల భవిష్యత్ నిర్మాణానికి యువత ప్రతిభను ప్రోత్సహించి, తగిన గుర్తింపునిచ్చి వారిని ముందుకు తీసుకుపోవలసిన అవసరాన్ని మంత్రి నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా యువజన అవార్డు విజేతలనుద్దేశించి మాట్లాడుతూ మంత్రి డాక్టర్ మాండవీయ,"భారతదేశ యువత , దేశ భవిష్యత్ నిర్దేతలు. వారికి సాధికారత కల్పించడంలో మన సమష్టి ప్రయాణం ఎంతో ఆనందాన్నిస్తోంది''అని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి యువతతో, మై భారత్ ప్లాట్ ఫాంలో యువత క్రియాశీలంగా నిర్మాణాత్మకంగా పాల్గొనేలా చేయడంలో వినూత్న ఆలోచనల పై ప్రధానంగా దృష్టి పెట్టారు. మైభారత్ ప్లాట్ ఫాంను యువత సంప్రదింపులకు మరింత వీలయ్యేలా మరింత సమాచారం అందించేదిగా, మరింతగా యువతకు ఉపయోగపడేదిగా ఉండేలా చేసేందుకు ఆయన వారి సలహాలు,సూచనలు కోరారు. మరిన్ని డిజిటల్ ఉపకరణాలను ఈ ప్లాట్ ఫాంలో చేర్చాలని వారు మంత్రికి సూచించారు. యువతకు సంబంధించిన విషయాలలో ఇది ,ఒకే చోట అన్ని పరిష్కారాలు లభ్యమయ్యే ప్లాట్ఫారంగా తీర్చిదిద్దడం గురించి మెంటార్ షిప్ ,ఇంటర్న్ షిప్ కార్యక్రమాల గురించి తెలియజేసి యువతకు మార్గనిర్దేశం కలిగించేలా చేయడం గురించి సూచనలు చేశారు. భారతీయ యువత ఆకాంక్షలు అవసరాలను తీర్చేవిధంగా యువతకు, మంత్రిత్వశాఖకు మధ్య నిరంతరం చర్చలు జరుగుతుండాలని డాక్టర్ మాండవీయ అన్నారు.

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా యువతకు సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డాక్టర్ మాండవీయ పునరుద్ఘాటించారు. మైభారత్ ప్లాట్ ఫాంను యువత పాత్రను మరింత పెంచేవిధంగా, వారి అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉమ్మడి దార్శనికతకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. భారతదేశాన్ని అభివృద్ధి,ఆవిష్కరణలదిశగా మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ,యువతకుగల పరివర్తనాత్మక శక్తిపై తనకు అపార విశ్వాసం, నమ్మకం ఉందని మంత్రి తెలిపారు..

తాలిపేరుకు వరద పోటు.. 24 గేట్లు ఎత్తివేత

ఖమ్మం, జులై 19 :కొత్తగూడెం జిల్లాలో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురుస్తున్న వానకు, ఎగువ నుంచి వస్తున్న వరదకు జిల్లాలోని పలు ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ఇందులో భాగంగానే చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతోంది. ఎగువన ఉన్న చత్తీస్గఢ్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ఈరోజు 24 గేట్లు ఎత్తి 59 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువన గోదావరికి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎగువ నుంచి 60,297 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుండగా.. క్రమేపీ వరద ఉధృతి పెరుగుతున్నట్లు ప్రాజెక్టు ఏఈ ఉపేందర్ తెలిపారు.

మరో పక్క చింతవాగు, పగిడి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇంకోవైపు జిల్లాలోని అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి సమీపంలో పెద్దవాగు ప్రాజెక్టుకు గురువారం రాత్రి భారీ గండి పడింది. దీంతో నీళ్లన్నీ దిగువకు వెళ్లడంతో ప్రాజెక్టు ఖాళీ అయింది. ప్రాజెక్టు కట్ట తెగి పందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహానికి వేల ఎకరాల్లో వంట దెబ్బతింది. ఇంకోవైపు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం అంతకంతకూ పెరుగుతోంది.

ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టండి- అదనపు కలెక్టర్

వరంగల్, జులై 19 :సీజనల్ వ్యాధులు, గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య పనులు, ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని వరద ముంపు గ్రామాలైన టేకులగూడెం గుమ్మడిదొడ్డి ఏడుజర్లపల్లి గ్రామాలను పరిశీలించారు. వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గుమ్మదొడ్డి గ్రామంలోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వాజేడు వైద్యశాలను తనిఖీ చేసిన ఆమె అక్కడి రోగుల రికార్డును పరిశీలించి గుమ్మడిదొడ్డి కొంగాల గ్రామంలో రెండు మలేరియా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ఆ కేసులను వెంటనే ఫాలోఅప్ చేయాలని వాజేడు వైద్య అధికారి మహేందర్ మధుకర్ కు ఆదేశాలు జారీ చేశారు.

పంచాయతీ అధికారులు, వైద్యాధికారులు కోఆర్డినేషన్ తో పనిచేస్తూ అటు పారిశుధ్య పనులు చేపడుతూ? ఇటు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్యం అందించాలని ఆదేశించారు. సీజనల్ కు సంబంధించిన మందులు ముందస్తుగానే తెప్పించుకోవాలని, అదేవిధంగా డెంగ్యూ, మలేరియా పరీక్ష కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డెంగ్యూ కేసులు ఎక్కువ నమోదు కాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. ప్రజా ఆరోగ్యం ముఖ్యమని, ఈ మూడు నెలల పాటు అధికారులు కష్టపడి పని చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వాజేడు స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్ తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ వర్మ, ఎంపీడీవో విజయ, ఎంపీ ఓ శ్రీకాంత్, ఆర్ ఐ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడ ప్రాంత సమస్యలు పరిష్కరించండి

-ఎంపి ఈటల రాజేంద్రకు సమస్యలు వివరించిన గాలి సంపత్ యాదవ్

మేడ్చల్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్)శ్రీ;మల్కాజిగిరి పార్లమెంటు

సభ్యులు ఈటల రాజేంద్రను భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలాగే రాష్ట్ర రైతు హక్కుల సహకార కమిటీ ప్రెసిడెంట్ గాలి సంపత్ యాదవ్ సమక్షంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేంద్రను కలిసారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ దమ్మాయిగూడ లో ఉన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. వారు చర్చించిన పలు విషయాలు భవాని నగర్ లో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్య సైలెంట్ ఎంక్లేవ్ రోడ్డు సమస్య అందరూ నడుస్తూ ఇబ్బంది పడుతున్నారని ఆ రోడ్డును కూడా సగం రోడ్డు వేశారు సగం చేయలేదు మిగతా రోడ్డు వేయాలని తెలియపరచడం జరిగింది. అలాగే ప్రగతి నగర్ కాలనీలో ఉన్నటువంటి రోడ్లు డ్రైనేజ్ సమస్యల తో పాటు ఎన్నో రోజుల నుండి పరిష్కారం కానీ స్మశాన వాటిక స్థలాన్ని ఏర్పాటు చేసి ప్రథమ సమస్యగా తమరు దీనిని పరిష్కరించాలని దమ్మాయిగూడ ప్రజల తరపున సంపత్ యాదవ్ వారి దృష్టికి తీసుకువచ్చారు, అలాగే బాలాజీ నగర్ అంబేద్కర్ నగర్ వరకు ఉన్న రోడ్డు విస్తీర్ణం సరిగా లేనందున ట్రాఫిక్ సమస్యలతో స్థానికులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, అలాగే డంపింగ్ యార్డ్ మూలంగా ప్రజలు దుర్వాసనతో అనారోగ్యం పాలవుతున్నారని ఎన్నిసార్లు ఎందరో నాయకులకు చెప్పినా దాని నుండి వచ్చే దుర్వాసనను ఏ నాయకులు పరిష్కరించకుండా ప్రజలను దుర్వాసన పాలు చేస్తున్నారని, వారి ఆరోగ్య సమస్యలను పట్టించుకోవడంలేదని వారికి తెలియజేశారు. అలాగే ప్రగతి నగర్ కాలనీలో స్కూల్ స్థలంగా ఉన్న ఎనిమిది వందల నాలుగు గజాల స్థలాన్ని ఆక్రమదారులు దొంగ పత్రాలు సృష్టించి ఆక్రమించుట ప్రయత్నం చేస్తున్నారు, దానిని ప్రజల ఉపయోగం కోసం ప్రభుత్వ ప్రాథమిక వైద్య (హెల్త్) సెంటర్ గా ఏర్పాటుచేసి ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులో ఉండేలా చేయాలని ప్రాధేయపడ్డారు. అలాగే పలు కాలనీలోని పార్కు స్థలాలను కొనుగోలు అభివృద్ధి లోకి తీసుకురావాలని ముఖ్యంగా ప్రగతి నగర్ కాలనీలో ఉన్నటువంటి పార్కు స్థలాలు అన్యక్రాంతం కాకుండా అభివృద్ధి చేసి ఆక్రమణదారుల ఆగడాలు అరికట్టాలని వారి దృష్టికి తీసుకువచ్చారు.: ఈ తేలను కలిసిన వారిలో వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

వికసిత్ భారత్ దిశగా ప్రయాణంలో కీలక పాత్ర పోషించనున్న తయారీ రంగం

న్యూఢిల్లీ, జులై 19 : నీతి ఆయోగ్ 2024 జూలై 18న "ఎలక్ట్రానిక్స్: ప్రపంచ విలువ శ్రేణిలో భారత్ భాగస్వామ్య చోదకం" పేరిట ఒక నివేదికను ఆవిష్కరిస్తుంది. భారత ఎలక్ట్రానిక్స్ రంగం పరిధులు-సవాళ్లు సహా దానిపై లోతైన విశ్లేషణ ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచ తయారీ కూడలిగా మారేందుకు ఈ నివేదిక మార్గనిర్దేశం చేస్తుంది.

ప్రస్తుత పరిస్థితుల నడుమ అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రపంచ విలువ శ్రేణి (జివిసి)లోని వస్తు సముదాయం వాటా 70 శాతంగా ఉంది. 'జివిసి'లో భారత్ తన భాగస్వామ్యం పెంచుకోవాల్సిన ఆవశ్యకతను ఈ వాస్తవం నొక్కి చెబుతోంది. ఈ మేరకు 'జివిసి'లో కీలక పాత్ర పోషించే ఎలక్ట్రానిక్స్, సెమి-కండక్టర్, ఆటోమొబైల్, రసాయన, ఔషధ తదితర రంగాలకు ప్రాధాన్యం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చు. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులలో దాదాపు 80 శాతం 'జివిసి' పరిధిలోని ఉత్పత్తులే కావడం వల్ల 'జివిసి'లో ఈ రంగానికి గణనీయ ప్రాధాన్యం ఉంది.

భారత ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల విలువ 2023 ఆర్థిక సంవత్సరంలో గణనీయ స్థాయిలో నమోదైంది. ఆ మేరకు మొత్తం వస్తూత్పత్తుల ఎగుమతులలో ఈ రంగం వాటా 5.32 శాతంగా ఉంది. ప్రపంచ మార్కెట్లో భారత ఎలక్ట్రానిక్స్ రంగం పోటీతత్వాన్ని ఈ రంగం ఎగుమతుల జోరు రుజువు చేస్తోంది. అలాగే మన ఉత్పత్తులకుగల అంతర్జాతీయ డిమాండ్ను సద్వినియోగం చేసుకోగల సామర్థ్యం కూడా ఈ రంగానికి ఉందని స్పష్టమవుతోంది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్థానం ఈ రంగం నుంచి ఎగుమతులతో మరింత మెరుగుపడింది.

ఇక 'జివిసి'లో భాగస్వామ్యం పరంగా ఎలక్ట్రానిక్స్ రంగం అగ్రస్థానంలో ఉంది. ఇది ఏదైనా ఒక దేశానికో లేదా ఆర్థిక వ్యవస్థకో పరిమితం కాకుండా భౌగోళికంగా అనేక దేశాలు, సంస్థల స్థాయికి విస్తరించి ఉంది.

ప్రస్తుతం భారత్ ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తూత్పత్తుల విడిభాగాల తుది కూర్పులో కీలక పాత్ర పోషిస్తోంది. వివిధ బ్రాండ్లు-డిజైన్ సంస్థలు భారతదేశంలోని ఎలక్ట్రానిక్ తయారీ సేవల (ఇఎంఎస్) కంపెనీలకు తుది కూర్పు, పరీక్షలు-ప్యాకేజింగ్ పనులను అధికశాతం అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిజైన్-విడిభాగాల తయారీ సంబంధిత పర్యావరణ వ్యవస్థ ఇప్పుడిప్పుడే ఎదుగుతోంది.

మన దేశం వికసిత భారత్ దిశగా పయనించడంలో తయారీ రంగానిదే కీలక పాత్ర. కాబట్టి, ప్రపంచ విలువ శ్రేణిలో భాగస్వామ్యంతో 'మేక్ ఇన్ ఇండియా'కు ఊపునివ్వడం ద్వారా ఈ సంకల్పాన్ని సాకారం చేసుకోవచ్చు. ఈ దృక్కోణంతో ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ ఉత్పాదక శక్తిగా రూపొందడం లక్ష్యంగా మార్గనిర్దేశం చేయడంపై సమగ్ర నివేదికను నీతి ఆయోగ్ ఆవిష్కరించనుంది.

వావివరసలు మరిచి తల్లితో అసభ్యంగా ప్రవర్తించిన కుమారుడు

-కుమారుడు గాఢ నిద్రలో ఉండగా రోకలి బండ తో కుమారుడి చంపినా తల్లి

అమరావతి జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వావివరసలు మరిచి తల్లితో అసభ్యంగా ప్రవర్తించిన కుమారుడిని ఆమె రోకలి బండతో కొట్టి చంపిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా గుడివాడ ప్రాంతంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గండికోట పద్మ అనే మహిళకు రెండో కుమారుడు రాంబాబు ఉన్నాడు. రాంబాబు భవన కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత రెండు సంవత్సరాల నుంచి మద్యానిగా బానిగా మారి తల్లిని పలుమార్లు వేధించాడు. రోజు రోజుకు వేధింపులు ఎక్కువగా కావడంతో ఆమె బరించలేకపోయింది.ఈ నెల 16న రాత్రి ఇంటికి వచ్చిన కుమారుడు తల్లితో అసభ్యంగా ప్రవర్తించాడు. తల్లి అతడి నుంచి తప్పించుకొని బయటకు వెళ్లిపోయింది. అనంతరం ఇంటికి వచ్చిన తరువాత కుమారుడు గాఢ నిద్రలో ఉన్నాడు. వెంటనే రోకలి బండ తీసుకొని కుమారుడి తలపై తల్లి పలుమార్లు బాదడంతో అతడు ఘటనా స్థలంలోనే చనిపోయాడు. వెంటనే తాడు తీసుకొని కాళ్లు, చేతులు కట్టేసి తన కుమారుడిని చంపేశారని అందరిని నమ్మించింది. పోలీసులు కేసు నవోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో ఆమె చెబుతున్న విషయాలకు పొంతనలేకపోవడంతో ఆమెను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో అసలు నిజాలు బయటకు వచ్చాయి. తానే హత్య చేశానని ఒప్పుకుంది. వెంటనే ఆమెను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసును చేధించిన పోలీసులను డిఎస్పి శ్రీకాంత్ అభినందించారు

పసుపు లారీ హైజాక్.. రూ.50లక్షల విలువైన పసుపు మాయం

నిజామాబాద్, జులై 19 : రూ.50 లక్షల విలువైన పసుపు లోడ్ తీసుకెళ్తున్న లారీని హైజాక్ చేయగా.. నవీపేట మండలం జన్నేపల్లి వద్ద గురువారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ నగరం నుంచి రెండు రోజుల కిందట పసుపు లోడ్ తో బయలుదేరిన లారీ గుంటూరు వెళ్లాల్సి ఉంది. ఇందల్వాయి టోల్ ప్లాజా సమీపంలో కారులో వచ్చిన దుండగులు తాము ఆర్టీఏ అధికారులమని లారీని రోడ్డుపై నిలిపివేశారు. డ్రైవర్ కు ఆనుమానం రాకుండా మత్తు ఇచ్చిట్లు తెలుస్తోంది.

డ్రైవరు స్పృహ కోల్పోవడంతో అతడిని కిందకు దించేశారు. ఆనంతరం లారీని హైజాక్ చేసి నిజామాబాద్ కు తీసుకువచ్చి పలు చోట్ల గురువారం పసుపు విక్రయించారు. తర్వాత జన్నేపల్లికి లారీని తరలించారు. లారీలోని సంచులను ఇతర వాహనాల్లోకి మార్చి అమ్మాలని నిర్ణయించుకున్నారు. నవీపేటకు చెందిన ఓ వ్యక్తి మూడు వాహనాలను తీసుకుని జన్నేపల్లి వెళ్లాడు. అక్కడ లోడ్ నింపుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిజామాబాద్ వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

పోలీసులు రావడంతో డ్రైవర్ లారీని అక్కడే వదిలేసి పారిపోయారు. కిరాయి కోసం వెళ్లిన వాహన డ్రైవర్లను పోలీసులు పట్టుకుని విచారణ చేస్తున్నారు. పంట విలువ రూ.50 లక్షలు ఉంటుందని అంచనా. నిజామాబాద్ ఒకటో ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రుణమాఫీతో బీజేపీ,బిఆర్ఎస్ వాళ్లకు నిద్రపట్టడం లేదు

- రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయగానే రైతుల ఇళ్లల్లో సంబరాలు
-ప్రతిపక్ష నేతల ఇళ్లలో ఆందోళనలు మొదలైనాయి
-పది ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులు చేశారు
-అందులో రైతుల రుణమాఫీ చేసింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే
-మోడీ పదేళ్లలో నిరో మోడీ..
విజయ్ మాల్యా లాంటి పది మందికి 16 లక్షల కోట్లు మాఫీ
-అందులో రైతులు ఉన్నారా బండి సంజయ్.. కిషన్ రెడ్డిలకు సవాల్
-టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్)రుణమాఫీ తో బీజేపీ,బిఆర్ఎస్ వాళ్లకు నిద్రపట్టడం లేదని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.తెలంగాణ లో నిన్న సాయంత్రం 4 గంటల నుంచి రైతులు.. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ డైరెక్షన్ లో సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ 2లక్షల రుణమాఫీ మొదలైందని,నిన్న లక్ష వరకు రుణాలు ఉన్న వారికి మాఫీ అయ్యిందని తెలిపారు.ఆగస్టు పదిహేను వరకు 2లక్షల రుణమాఫీ అవుతుందని దీనితో బీజేపీ,బిఆర్ఎస్ వాళ్లకు నిద్రపట్టడం లేదన్నారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయగానే రైతుల ఇళ్లల్లో సంబరాలు.. ప్రతిపక్ష నేతల ఇళ్లలో ఆందోళనలు జరిగాయన్నారు.కొందరు బీజేపీ,బిఆర్ఎస్ నేతలు నిద్ర మాత్రలు వేసుకొని పడుకున్నారని ఎద్దేవా చేసారు.హరీష్ రావు ఫైనాన్స్ మినిస్ట్ర్, మీ మామా సీఎం గా ఉండి.. పది ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులు చేశారు.అందులో రైతుల రుణమాఫీ చేసింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే నన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 6 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 31వేల కోట్ల రుణమాఫీ మొదలైంది.నాలుగున్నర ఏళ్ల సమయం ఉన్న.. ఆరు నెలల్లోనే రుణమాఫీ పూర్తి చేస్తున్నామని తెలిపారు.బీజేపీ పదేళ్లు కేంద్రంలో ఉండి దేశంలో ఉన్న రైతులకు ఎన్ని వేల కోట్లు రుణమాఫీ చేశారో బండి సంజయ్.. కిషన్ రెడ్డిలు చెప్పగలరా.. అని జగ్గా రెడ్డి ప్రశ్నించారు.పదేళ్లలో నిరో మోడీ.. విజయ్ మాల్యా లాంటి పది మందికి 16 లక్షల కోట్లు మాఫీ చేశారు.అందులో రైతులు ఉన్నారా చెప్పండి అని డిమాండ్ చేసారు. యూపీఏ హాయంలో ఒకే సారి 75వేల కోట్లు రుణాలు మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది.పదేళ్లలో రైతులు కేసిఆర్ మీద పెట్టుకున్న ఆశలను.. కూని చేశారని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలు తెచ్చి.. రైతు హత్యలు చేశారు. దీని మీద చర్చకు వస్తారా బండి సంజయ్.. కిషన్ రెడ్డిలను ప్రశ్నించారు.ఢిల్లీలో రైతులు నిరసనలు తెలిపితే.. మంత్రుల పిల్లల వాహనాలతో మర్దర్లు చేశారు.రైతుల పక్షాన అన్నట్లు చిరంజీవి ఖైదీ నంబర్ 150 తీశారు. ఢిల్లీలో రైతులు నిరసనలు చేస్తుంటే ఎందుకు చిరంజీవి మద్దతు తెలుపలేదు.చిరంజీవి సినిమా హిట్.. రైతులు ఫాట్టమ్ముడు పవన్ కళ్యాణ్ బీజేపీ కి మద్దతు ఇస్తుంటే రైతుల గురించి ఎందుకు చెప్పలేక పోతారు. ఢిల్లీలో రైతులు ఆందోళనలు చేస్తుంటే.. రాహుల్ గాంధీ మద్దతు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా జగా రెడ్డి గుర్తు చేసారు.రైతుల పేరుతో సినిమాలు తీసి.. కోట్లు సంపాదించుకొని,బీజేపీ కి మద్దతు ఇస్తున్నారు.

కేటీఆర్ ట్వీట్ కే పని కి వస్తాడు.. పనికి పనికిరాడురైతులకు ఒకే సారి రుణమాఫీ చేస్తే వాళ్ళు ఎంజాయ్ చేస్తారు.అందుకే లక్ష.. లక్షన్నర.. రెండు లక్షలు అన్న విడతలు పెట్టాం.అప్పులు ఎక్కడ తెచ్చారు అనేది సీఎం,ఆర్థిక మంత్రిలకే తెలుసు నన్నారు.

పుష్కర ఘాట్ కరకట్టను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

వరంగల్, జులై 19 : ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద కరకట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించారు. ములుగు జిల్లాలోని గోదావరి తీర ప్రాంతమైన ఐదు మండలాల్లో ఉన్న గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

గోదావరి పరివాహక కరకట్ట మరమ్మతులు చేస్తున్నారని, ఇప్పటికే చాలా వరకు పూర్తి చేశామని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న అధికారులు, జిల్లా స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు తీర ప్రాంతమైన గోదావరి ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గోదావరి పెరగడంతో వరద నీరు లోతట్టు ప్రాంతాలకు చేరుతోందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను చల్లంగా చూడు

-దుర్గమ్మ తల్లికి పూజలు చేసిన బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో పూర్వకాలంలో మహా శక్తివంతమైన క్షేత్రంగా వెలసిన దుర్గ భవాని మాతను దర్శించుకున్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ దుర్గ భవాని మాతను వేడుకుంటూ మా సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించి చల్లంగా చూడాలని వేడుకున్నారు, అదేవిధంగా సంగారెడ్డి నియోజకవర్గము అభివృద్ధి చెందడానికి తూర్పు జయప్రకాష్ రెడ్డి కలిసి సంగారెడ్డి జిల్లా ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క ఆషాడ మాస జాతర వేడుకలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పులి సంఘప్ప గౌడ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫోర్జరీ చేసినందుకు పూజా ఖేద్కర్ పై ఎఫ్ఐఆర్

న్యూఢిల్లీ జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారి పూజా ఖేద్కర్పై అనేక చర్యలను చేపట్టింది, నకిలీ గుర్తింపు ద్వారా సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాయడానికి ప్రయత్నించినందుకు ఆమెపై పోలీసు కేసు నవోదు నమోదయింది కూడా.

సివిల్ సర్వీసెస్ పరీక్ష-2022 తాలూకు ఆమె అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం, భవిష్యత్ పరీక్షలు/సెలక్షన్ నుండి డిబార్ చేయడానికి సంబంధించి కమిషన్ షోకాజ్ నోటీసు కూడా జారీ చేసింది.

2023 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారి అయిన ఖేద్కర్ ఇటీవల పూణేలో శిక్షణ సమయంలో అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి." సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2022కు తాత్కాలికంగా సిఫార్సు చేయబడిన అభ్యర్థి శ్రీమతి పూజ మనోరమ దిలీప్ ఖేద్కర్ యొక్క దుష్ప్రవర్తనపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖూఅ) వివరణాత్మక, సమగ్ర దర్యాప్తును నిర్వహించింది" అని కమిషన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.ఖేద్కర్ తన పేరు, ఆమె తండ్రి ,తల్లి పేరు, ఆమె ఫోటో/సంతకం, ఆమె ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్ , ఆమె చిరునామా మార్చడం ద్వారా పరీక్ష నిబంధనల ప్రకారం అనుమతించదగిన పరిమితికి మించి మోసపూరితంగా యత్నించినట్లు తమ దర్యాప్తులో తేలిందని పేర్కొంది.

ఆహ్వానం

ఉదయ సాహితి, కరీంనగర్ జిల్లా

ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయులు, ఉపాధ్యాయులు

శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారి ఉద్యోగ విరమణ సందర్భంగా అభినందన సభ

తేది : 28.07.2024 ఆదివారం ఉ॥ 10.00 గంటలకు

వేదిక : వాగేశ్వరి డిగ్రీ కళాశాల, గీతాభవన్ వెనుక, కరీంనగర్.

సభాధ్యక్షులు : శ్రీ ఎర్రం రాజారెడ్డి గారు, అధ్యక్షులు, ఉదయసాహితి, కరీంనగర్.

ముఖ్య అతిథి : శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), పెద్దపల్లి జిల్లా.

విశిష్ట అతిథి : డా॥ నలిమెల భాస్కర్ గారు, బహుభాషావేత్త

గౌరవ అతిథి : డా॥ గంధ్ర లక్ష్మణరావు గారు, ప్రముఖ సాహితీవేత్త

ఆత్మీయ అతిథులు : శ్రీ దాస్యం సేనాధిపతి గారు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఉదయసాహితి, తెలంగాణ
డా॥ వైరాగ్యం ప్రభాకర్ గారు, గౌరవాధ్యక్షులు, ఉదయసాహితి, కరీంనగర్.

ప్రత్యేక అతిథి : శ్రీ నంది శ్రీనివాస్ గారు, అధ్యక్షులు, సాహితీ గౌతమి

ప్రత్యేక ఆహ్వానితులు : శ్రీ శ్రీదాస్యం మనోహరస్వామి గారు, కరీంనగర్.
శ్రీ మంతెన శ్రీనివాసస్వామి గారు, హన్మకొండ.
శ్రీ నల్లవెల్లి శ్రీనివాస్ గారు, హన్మకొండ.

అభినందన సందేశాలు : వివిధ సాహిత

రైతు రుణమాఫీ సంబరాలలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ వేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ఊరేగింపు సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతే దేశానికి వెన్నెముక లాంటివాడని రైతు వంట పండించకపోతే ఎంత ఆస్తి ఉన్నా లాభం లేదని మనందరికి అన్నం పెట్టే రైతు కష్టాలలో ఉండకూడదని రైతు కన్నీరు పెట్టకూడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని, అదేవిధంగా భవిష్యత్తులో కౌలు రైతులకు, రైతు కూలీలకు సాయం చేయబోతుందని వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లు రూపాయలు అప్పుతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయినప్పటికీ సొంతంగా నిధులు సమకూర్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించినప్పటికీ నెరవేర్చలేకపోయిందని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఎనిమిది నెలలు అయినప్పటికీ ఇచ్చిన మాటకు 2లక్షల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వమే రైతుకు కావాలని పాల్గొన్న రైతులంతా సంబరాలతో ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీపీ బానోత్ నునీత, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత, ఎమ్మార్వో సుధాకర్, ఏవో తారాదేవి, ఏఈఓ మున్ని, సీఈవో ముత్తయ్య, నాగయ్య, షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఇమ్మడి రామనాథం, కొమ్మినేని శ్రీను, విట్ట శ్రీను, మాలోత్ బావ్ సింగ్, గుగులోతు చింటూ, అజ్మీర రాందాస్, కోలా వెంకటేశ్వర్లు, బండి లక్ష్మీ నర్సు, దేరంగుల తిరపయ్య, బద్దల శేఖర్, దుద్దుకూరి నాగేశ్వరరావు, జలగం శ్రీను, దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, రబ్బానీ పాషా, ధరావత్ లాలు, శేలం పుల్లయ్య, బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కొరడా జూలిపించిన యాంటీ నార్కోటెక్ సెల్.. 14 మంది స్మగ్లర్ల అరెస్టు..

అమరావతి, జులై 19 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, మాదకద్రవ్యాల విక్రయం, వినియోగాన్ని సమూలంగా నాశనం చేస్తామని ఇటీవల రాష్ట్ర హోంమంత్రి అనిత ప్రకటించిన నేపథ్యంలో డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ వి.రాజశేఖర్ బాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటెక్ సెల్ తన పనిని ప్రారంభించింది.

ఈ క్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ హరికృష్ణ నేతృత్వంలోని యాంటీ నార్కోటెక్ సెల్ టీమ్, సిటీ పోలీస్, ల్యాండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లావ్యాప్తంగా గంజాయి రవాణా చేస్తున్న అక్రమార్కులను గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి 90.5 కిలోల గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విజయవాడలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ హరికృష్ణ ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపలు కేసులలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్న, గంజాయి సరఫరా చేయడంలో కీలక వ్యక్తి తో పాటు మాచవరం, నూర్యారావుపేట, భవానీపురం, కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మరో 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వారిని విచారించి వారి నుంచి 90.5 కిలోల గంజాయి, చోరీకి గురైన యాక్సిల్ బండి స్వాధీనం చేసుకున్నామన్నారు.

గంజాయి అక్రమ రవాణాలో కీలకంగా వ్యవహరిస్తున్న మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒరిస్సా, భరంపూర్ కు చెందిన పింకి రౌత్ తో పాటు గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన గోగినేని మాధవరావు, నుర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణా, మేడ్చల్, పోతయిపల్లికి చెందిన మురుగన్ మణికంఠ, తెలంగాణా, మేడ్చల్ జిల్లా, పోతయిపల్లికి చెందిన సంకేలి గణేష్, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వేరే కేసుకు సంబంధించి కృష్ణా జిల్లా, పెనమలూరుకు చెందిన షేక్ మొహమ్మద్ గౌస్, కృష్ణా జిల్లా, పెనమలూరుకు చెందిన అబ్దుల్ హబీబ్ విజయవాడ అజిత్ సింగ్ నగర్ కు చెందిన మర్రి రఘురాం, విజయవాడ మాచవరం డౌన్ కు చెందిన కొమ్ము రాకేశ్, భవానిపురం పోలీస్ స్టేషన్ కేసులో విజయవాడ భవానిపురంకు చెందిన పాలెటి మమత రాజు, విజయవాడ భవానిపురంకు చెందిన మహమ్మద్ ముజ్జమిల్ సుల్తాన్, విజయవాడ భవానిపురంకు చెందిన షేక్ నజీర్, విజయవాడ భవానిపురంకు చెందిన మత్తే నాని, విజయవాడ భవానిపురంకు చెందిన ఇల్లురి మధుసూదన్ రెడ్డి, కృష్ణ లంక పోలీస్ స్టేషన్ కేసులో విజయవాడ కృష్ణ లంక కు చెందిన అదపాల వంశీ, విజయవాడ కృష్ణ లంక కు చెందిన అమన్ సింగ్ మోహన్లను అరెస్టు చేశామన్నారు.

రాయల నాగేశ్వరరావుకి అపూర్వ స్వాగతం

– అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు నడుమ ఘన సన్మానం

–బాణాపురంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



ఖమ్మం, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకి ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో అపూర్వ స్వాగతం లభించింది. చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బాణాపురం వచ్చిన ఆయనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగత ర్యాలీ నిర్వహించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాణాపురం గ్రామ రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాల్లో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు, బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేంద్రం, మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లూరి భద్రరెడ్డి, బాణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉజ్వల పాఠశాలలో ఘనంగా పోచమ్మ బోనాలు

రాజన్న సిరిసిల్ల, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ఉజ్వల పాఠశాలలో శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా పోచమ్మకు బోనాలు సమర్పించారు.

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా విద్యార్థులు పోతరాజులు, అమ్మవారి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుల్ల మధ్య ఆలయం వరకు ఊరేగింపు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి, దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అరుణాద్రి మాట్లా డుతూ తెలంగాణలో నిర్వహించే బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆ అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో మంచి జీవితం గడపాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫోర్స్ టైనిటాట్సో ఘనంగా బోనాల జాతర

కరీంనగర్, జులై 19 : (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ పట్టణంలోనిస్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్సో శుక్రవారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. దీనికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు.

ప్రారంభానికి ముందు వారు మహాంకాలి మాతకు పూజా కార్యక్రమాన్ని ఆచరించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీదుర్గా దేవి చిత్రపటానికి, బంగారు బోనానికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాలు అమ్మవారి రూపాలుగా భావిస్తారని, వారి అన్ని సమస్యలను పరిష్కరించుకుంటారని తెలిపారు.

మన రాష్ట్రంటోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో బోనాలకు ప్రత్యేకత కల్పించారని చెప్పారు.

నేటి కాలంలో చాలా మంది బోనాల పట్ల ఆసక్తిని ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు చాలా శ్రద్ధ వహిస్తారని చెప్పారు. ప్రత్యేకంగా మన రాష్ట్రంలో బోనాల ఉత్సవాలు శాంతి శోభను విస్తరింపచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మన రాష్ట్ర సంస్కృతిని, కళలను ప్రత్యక్షంగా తెలియజేయటానికై నేడు బోనాల ఉత్సవాలను చాలా ఉత్సాహం, భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని తెలిపారు.

వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి తల్లి పెద్దమ్మ దయ ఉంచమ్మ, దీవనలు ఇవమ్మ, అంబాభవాన్ని, జగదాంబ భవాన్ని శారదే, పోతరాజుల విన్యాసాలు ఆకర్షింపచేశాయి.

పాఠశాల ప్రాంగణాన్ని వివిధ పూలతో మరియు బెలుస్లతో చాలా ఆకర్షనీయంగా అలంకరించారు. సుమారు 150 మంది వివిధ వేషాలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని తలంపించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

–పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం–వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో వి–కన్వెన్షన్ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతు అభిప్రాయాల సేకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దేనికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాంకేతికతను సరఫరా చేసే దేశంగా భారత్

– కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య ఎం సింధియా

– 'ది ఫ్యూచర్ ఈజ్ నౌ' ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024 థీమ్ విడుదల

హైదరాబాద్, జులై 19 :భారతదేశం సాంకేతికతను ఉపయోగించుకునే దేశం నుంచి సాంకేతికతను సరఫరా చేసే దేశంగా మారిందని ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్స్, డెవలప్‌మెంట్ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం సింధియా తెలిపారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2024 థీమ్ 'ది ఫ్యూచర్ ఈజ్ నౌ' ను ఆయన ఆవిష్కరించారు. ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024 అప్లికేషన్, వెబ్‌సైట్, నమోదు కోసం ఒక ప్రత్యేకమైన ఇంటరాక్టివ్ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ ను గ్లోబల్ మెల్టింగ్ పాయింట్‌గా అభివర్ణించారు. 'ఫ్యూచర్ ఈజ్ నౌ' థీమ్ మన సామర్థ్యాలు, మన విజయాలు, భవిష్యత్తు అవకాశాలను సూచిస్తుందని తెలిపారు.. గత పదేళ్లలో టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. సాంకేతికత, కమ్యూనికేషన్లు అవకాశాల వేదికను అందజేస్తాయన్నారు. టెలికాం చట్టం 2023, పీఎల్ఐ స్కీమ్, 5జీ రోల్ అవుట్ వంటి వివిధ టెలికాం జోక్యాలను ఆయన ప్రశంసించారు. టెలికాం చట్టం 2023 నియమాలు రాబోయే 180 రోజుల్లో తెలియ జేయబడతాయని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా టెలికమ్యూనికేషన్ శాఖ కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ చైర్మన్, డీసీసీ, సెక్రటరీ (టీ) డాక్టర్ నీరజ్ మిట్టల్ మాట్లాడుతూ టెలికాం ఆవిష్కరణలు, టెలికాం స్కిల్లింగ్, టెలికాం సేవలు, టెలికాం తయారీ టెలికాం అప్లికేషన్‌ల రంగాలలో విశిష్టమైన కృషికి పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ్ టెలికాం ఎక్సలెన్స్ అవార్డు 2023ని ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిజిత్ కిషోర్ పాల్గొన్నారు.

స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈ కోసం టెస్టింగ్ స్కీమ్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. సైబర్ సెక్యూరిటీ రంగాలలో కెపాసిటీ బిల్డింగ్ కోసం ఎన్టీఐపీఆర్ఐటీ, ఐఐటీ జమ్మూ మధ్య అవగాహన ఒప్పందాలపై సంతకాలను పర్యవేక్షించారు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆసియా ప్రీమియర్ డిజిటల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్, ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ఎనిమిదో ఎడిషన్ అక్టోబర్ 15 నుంచి న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరగనుంది.

ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024కి సమాంతరంగా భారతదేశం ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశాలను కూడా నిర్వహిస్తోంది. వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ న్యూ ఢిల్లీ 2024 (చిూం 2024), గ్లోబల్ స్టాండర్డ్స్ సింపోజియం (ఊూ 2024) 14–24 అక్టోబర్, 2024 వరకు ఇదే వేదికపై జరగనుంది.

ఏపిలో భారీ వర్షాలు అప్రమత్తమైన ప్రభుత్వం

–ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి మంత్రి అనిత

అమరావతి జూలై 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులను హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, విశాఖ, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడారు ఆయా ప్రాంతాల్లో తీసుకుంటున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా ఏలూరు జిల్లాలోని పలు మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం వద్ద భారీగా గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. స్పిల్ వే ఎగువ నీటి మట్టం 29 మీటర్లు కాగా.. దిగువ నీటిమట్టం 19.16 మీటర్లుగా ఉంది. రాజమహేంద్రవరం వద్ద కూడా గోదావరి వరద ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద 10.8 అడుగులకు నీటి మట్టం చేరుకుంది. దీంతో 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో విశాఖ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.

ముస్లిం పట్టణ కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ముగ్గురు నామినేషన్

రాజన్న సిరిసిల్ల, జులై 19 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ ముస్లిం టౌన్ కమిటీ ఎలక్షన్ లో భాగంగా వేములవాడ ముస్లిం టౌన్ అధ్యక్షుని కొరకు ముగ్గురు నామినేషన్ వేశారు.

మహమ్మద్ అక్రమ్, సయ్యద్ రసూల్, షేక్ యూసుఫ్ శుక్రవారం నామినేషన్ వేశారు. జులై 28 ఆదివారం రోజున ఎన్నికల్లో జరగనున్నట్టు ఎన్నికల అధికారులు తెలిపారు.

ఉర్దూ మీడియం లోని షాదిఖానలో పోలింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వేములవాడ పట్టణ ముస్లిం సోదరులు, పెద్దలు, యువకులను తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు

ఆహ్వానం
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
హైదరాబాద్



శ్రీమతి శైలజామిత్ర రచించిన
"జన్మించడమే కవిత్వం"
కవితా సంపుటి ఆవిష్కరణ సభ

ముఖ్యఅతిథి : డా॥ కె.వి. రమణ ఐ.ఏ.ఎస్ (ర్ి) తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారు
సభాధ్యక్షులు : డా॥ వోలేటి పార్వతీశం ప్రముఖ సాహితీవేత్త
సభా ప్రారంభకులు: శ్రీ పాత్తూరి సుబ్బారావు సంపాదకులు, సాహితీకిరణం
విశిష్ట అతిథి : శ్రీ సుధామ ప్రముఖ సాహితీవేత్త
గౌరవ అతిథి : శ్రీ బైస దేవదాసు సంపాదకులు, నేటినిజం దినపత్రిక
ఆత్మీయ అతిథి : శ్రీ సి.ఎస్. రాంబాబు ప్రముఖ కవి, రచయిత
స్వాగతం : శ్రీ పెద్దూరి వెంకటదాసు సలహాదారులు, సాహితీ కిరణం
కవయిత్రి స్పందన : శ్రీమతి శైలజామిత్ర

సాంస్కృతిక కార్యక్రమం : జానపద గీతాలు
శ్రీ ఆర్. సైదులు

తేది: 28-07-2024, ఆదివారం, ఉదయం 10.00 గంటలకు
డా॥ కె.వి. రమణగారి క్యాంపు కార్యాలయం, నఫీజ్ రెసిడెన్సీ, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్

గుదిబండి వెంకటరెడ్డి
ఛైర్మన్

లయన్ వి.వి. రాఘవ రెడ్డి
ప్రధాన కార్యదర్శి

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.